



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 139, పేజీలు - 08

శుక్రవారం, సెప్టెంబర్ 20, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కొత్త పీసీసీ చీఫ్‌కు సవాళ్లు

### - హస్తం అధ్యక్షుడిగా రాణిస్తారా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్ అధికారానికి దూరంగా ఉంది. ఈ సమయంలో పీసీసీ చీఫ్‌గా పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా పనిచేశారు. పొన్నాల లక్ష్మయ్య సారథ్యంలో 2014 ఎన్నికలను, ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో 2018 ఎన్నికలను ఎదుర్కొన్న కాంగ్రెస్ విజయం సాధించలేదు. రేవంత్ రెడ్డి టీపీసీసీ చీఫ్‌గా పదవి చేపట్టిన తర్వాత పార్టీకి జోష్ వచ్చింది. ప్రజల్లో ఆదరణ పెరిగింది. దీంతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పార్టీని అధికారంలోకి తెచ్చారు. అధికార పార్టీకి ప్రస్తుతం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్ అయినప్పుడు కాంగ్రెస్‌లో అలజడి రేగింది. అలసైన కాంగ్రెస్ వాదుల పేరుతో సీనియర్లు వేరుకుంపటి పెట్టారు. ఇక కొందరు పార్టీని వీడారు. కానీ, రేవంత్ అందరినీ కలుపుకుని పార్టీని అధికారంలోకి తెచ్చారు. ఇప్పుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను అందరూ ఆమోదించారు. కానీ, ఆయన అందరినీ కలుపుకుని కాంగ్రెస్‌కు ప్రస్తుతం ఉన్న ఆదరణను మరింత పెంచాల్సిన అవసరం ఉంది. అయితే కొత్త సారథి ముందు అనేక సవాళ్లు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**- కష్టాలు తీరాక..**

కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయ్యారు. ఇప్పుడు కష్టాలన్నీ తీరాయి. దీంతో ఆయన తప్పుకున్నారు. ఆ స్థానంలో మహేశ్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఆయన బాధ్యతలు స్వీకరించడంతో టీ కాంగ్రెస్‌లో కొత్త శకం ప్రారంభమైంది. ఇప్పటి వరకు పలు సామాజికవర్గాల నేతలు టీపీసీసీ పదవి చేపట్టారు. గౌడ సామాజికవర్గానికి తొలిసారి పదవి దక్కింది.

**- పదవి అంత ఈజీ కాదు..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా టీపీసీసీ చీఫ్ కావడం మామూలు విషయం కాదు. ఈ అవకాశం మహేశ్ కుమార్ గౌడ్‌కు దక్కింది. అయితే, అదే ఇప్పుడు ముళ్ల కిరీటం కూడా. పదేళ్లు అధికారం లేకపోవడంతో క్యాడర్ చాలా బలహీనపడింది. చాలా మంది పార్టీని వీడారు. అధికారంలోకి రావడంతో మళ్లీ రావడానికి ఆసక్తి చూపుతున్నారు. అయితే పదేళ్లు పార్టీ కోసం కష్టపడిన వారిని, పార్టీని వీడి మళ్లీ చేరినవారిని సమన్వయం చేయడం ఇప్పుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ముందు ఉన్న సమస్య. పార్టీ పదవుల నియామకంలోనూ అందరినీ సంతృప్తి పర్చాల్సి ఉంటుంది. నామినేటెడ్ పదవుల్లోనూ కొత్త, పాతవారి మధ్య సయోధ్య కుదుర్చాలి. ఇది పీసీసీ కొత్త సారథికి కత్తిమీద సామే.

**- జీహెచ్‌ఎంసీలో పార్టీ బలోపేతం..**

ఇక గ్రేటర్

2లో..

## కశ్మీర్‌లో పాకిస్థాన్ అజెండాను అమలు కానివ్వబోం

### - జమ్ము కశ్మీర్ భవిష్యత్తు కోసం ఎన్నికలు జరుగుతున్నాయన్న ప్రధాని



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కశ్మీర్‌లో పాకిస్థాన్ అజెండాను ఎట్టి పరిస్థితుల్లో అమలు కానివ్వబోమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. జమ్ము కశ్మీర్ రెండో విడత ఎన్నికల ప్రచారం నేపథ్యంలో కాత్రాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మేనిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోందన్నారు. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీల వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికేందుకు బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. జమ్ము కశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. జమ్ము కశ్మీర్‌పై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వివక్ష చూపుతూనే ఉందన్నారు. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌లు పాకిస్థాన్‌కు నదీ జలాలు వెళ్లేలా చేస్తే, తాము ఆనకట్ట కట్టామన్నారు. కొన్నేళ్లుగా జమ్మూని ఈ మూడు పార్టీలు విస్మరించాయని ఆరోపించారు. తమ ప్రభుత్వం వివిధ రంగాల్లో

2లో..

## జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో వేలు పెట్టిన పాక్

### - తమదీ, కాంగ్రెస్‌దీ ఒకే వైఖరి అని వెల్లడి



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని అందులో ఏ దేశం జోక్యం అవసరం లేదని భారత్ ఎన్నిసార్లు చెప్పినా పాకిస్తాన్ మాత్రం తన మంకుపట్టు వీడటం లేదు. తరచూ భారత్‌కు సంబంధించిన విషయాల్లో జోక్యం చేసుకుంటూ చీవాట్లు తింటోంది. అయినా మళ్లీ మళ్లీ మన దేశ అంతర్గత విషయాలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతోంది. ఈ క్రమంలోనే బుధవారం జరిగిన జమ్మూ కాశ్మీర్ ఎన్నికల సందర్భంగా పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూ కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు విషయంలో పాకిస్తాన్‌ది, కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి వైఖరి ఒకేలా ఉందని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిదే విజయమని ఖవాజా ఆసిఫ్ జోస్యం చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తిరిగి ప్రవేశపెట్టే విషయంలో పాక్‌లో అధికారంలో ఉన్న షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం, జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తున్న కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు ఒకే వైఖరిని అవలంబిస్తున్నాయని పాక్ మంత్రి ఖవాజా ఆసీఫ్ వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం తీవ్ర

2లో..

## కొత్త పథకానికి శ్రీకారం

### - ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. "ఇది మంచి ప్రభుత్వం" పేరుతో కొత్త కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు ప్రారంభించనున్నారు. ఈనెల 19వ తేదీ నుంచి 6రోజుల పాటు ఈ "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని స్వయంగా సీఎం చంద్రబాబు ట్విటర్ వేదికగా వెల్లడించారు. అంతేకాకుండా ఈ "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కూడా

2లో..

## స్కిల్ యూనివర్సిటీ బోర్డుతో రేవంత్ రెడ్డి భేటీ

### - పాల్గొన్న ఆనంద్ మహీంద్రా, హాజరైన నారా బ్రాహ్మణి
### - వర్సిటీకి ప్రభుత్వం తరపున రూ.100 కోట్లు కేటాయిస్తామని వెల్లడి - రేవంత్ రెడ్డిని ప్రశంసించిన ఆనంద్ మహీంద్రా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్వహణకు ప్రభుత్వం తరపున రూ. 100 కోట్లు కేటాయిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక, యూనివర్సిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం కోరారు. సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ నిర్వహణకు ఎవరికి తోచింది వారు వివిధ రూపాలలో సహకారం అందించాలని కోరారు.

2లో..

## తిరుమల లడ్డూ నెయ్యిలో జంతు కొవ్వు కన్ఫామ్

### - వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న చంద్రబాబు

2లో..



## హైదరాబాద్ దాటిన హైడ్రా బుల్‌డోజర్లు

### - ఇకపై రాష్ట్రవ్యాప్తంగా కూల్చివేతలు

- మంచిర్యాలలో హైడ్రా తరహా కూల్చివేతలు షురూ
- బీఆర్ఎస్ నేతకు సంబంధించిన భవనం కూల్చివేత
- ఐదు అంతస్తుల భవనాన్ని కూల్చివేసిన అధికారులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు ఆక్రమిస్తూ అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టుకున్న అక్రమార్కుల గుండెల్లో బుల్డోజర్లు దింపుతున్న హైడ్రా ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రభావం చూపిస్తోంది. అడ్డగోలుగా ఆక్రమణలు చేపట్టి నిర్మాణాలు చేసింది సామాన్యుడైనా, సెలబ్రిటీ అయినా, పారిశ్రామిక వేత్తలైనా ఏమాత్రం వెనకడుగు వేయకుండా నేలమట్టం చేస్తున్న హైడ్రాను మిగతా

2లో..

## సీఎం రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోండి

### - ఖర్గేకు హరీష్ రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీఎం రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం అసభ్యకరమైన భాష వాడుతున్నారని, నేరపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. వీటిని అరికట్టడంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని లేఖలో ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ తనే ప్రవచించిన ప్రమాణాలను పాటించకపోవడం ద్వంద్వ ప్రమాణాలను

2లో..

## ఉండేదెవరు.? పోయేదెవరు.?

### - జిల్లాల వారీగా నేతలతో జగన్ వరుస భేటీలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో అధికారం కోల్పోయాక వైసీపీకి కష్టకాలం నడుస్తోంది. ముఖ్యంగా అసెంబ్లీలో కేవలం 11 ఎమ్మెల్యేలకే పరిమితం కావడం, మండలిలో బలం ఉన్నా ఏమీ చేయలేని పరిస్థితులు ఉండటంతో నేతలు ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు. ఇందులో అధినేత జగన్ కు అత్యంత సన్నిహితులైన బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను వంటి వారు ఉండటంతో ఏం చేయాలో తెలియక ఇతరులు సతమతం

2లో..

## నేడే తెలంగాణ కేబినెట్ భేటీ

### - హైడ్రాతో పాటు కీలక అంశాలపై నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు మంత్రివర్గ సమావేశం జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో జరగనున్న ఈ సమావేశంలో వ్యవసాయ రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయడం, పంటల బీమా,

2లో..

## తెలంగాణ విద్యుత్ వినియోగదారులకు షాక్

### - త్వరలో పెరగనున్న కరెంట్ ఛార్జీలు.?
### - ఈఆర్‌సీకి డిస్కంల ప్రతిపాదనలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆకాశన్నంటుతున్న నిత్యవసర ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పులు, పప్పులకుతోడు నూనెల ధరలు అమాంతం పెరిగాయి. ఇప్పుడు తెలంగాణలోని విద్యుత్ వినియోగదారులపై మరో పిడుగు పడనుంది. త్వరలోనే విద్యుత్ ఛార్జీలు పెంపు ఉండనున్నట్లు తెలుస్తోంది.

2లో..

## మన పిల్లలైతే ఇలాగే చేస్తామా.?

### - బండి సంజయ్ సీరియస్

2లో..



# రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు గణనాథుడి కృప వల్ల సుభిక్షంగా ఉండాలి

**- మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి**




**కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)** కూకట్ పల్లి నియోజకవర్గం టెంపుల్ బస్ స్టాప్ లో పరిధిలోని కే.పీ.హెచ్.బి. కాలని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డిఅన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనాథుని కృపతో రాష్ట్రంలో అన్ని వర్గాలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. గణనాథుని కృపా కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ఎక్కువ నష్టం జరగకుండా బయట పడగలిగామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కె.పి.హెచ్.బి కాలనీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సనాతన ధర్మాన్ని పెంపొందించే విధంగా మన సాంస్కృతిని గౌరవించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఔత్సాహిక కళాకారులో నెలకొన్న సృజనాత్మకతను వెలికితీయడం అభినందనీయమన్నారు. సంస్కృతిని పెంపొందిస్తూనే కళాకారులను ప్రోత్సహించడం ద్వారా మంచిని పెంపొందించడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. గణనాథుని దర్శించుకుని కుంకుమ పూజలు పాల్గొనడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవ్ రావు,అరవింద్ రెడ్డి, మేకల మైకల్, రేష్మ, రజిత, జోజమ్మ, దేవ సహాయం రవి, లక్ష్మీనారాయణ,అబ్దుల్ బాకీ, గోవింద గౌడ్, కమిటీ సభ్యులు రాజేష్ గౌడ్,లుంగీ రాజు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, రామకృష్ణ రెడ్డి, లక్ష్మీ, ఆర్ కె, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.


## మిలాద్ ఉన్ నబీ పండగ సందర్భంగా ముస్లిం సోదరుల ప్రధాన కూడళ్లలో ర్యాలీలు నిర్వహన

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**



కూకట్ పల్లి, (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని ప్రధాన రహదారుల్లో ముస్లిమ్ సోదరులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త జన్మదిన దినోత్సవం సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద మసీదు నుండి గురువారం మత పెద్దలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాటర్ బాటిల్స్ పళ్ రసాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఏసిపి ఎల్ రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు పండుగలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలవాలని ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, అస్లాం, అంజద్, అశోక్, ఆన్సర్, కుదుస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు తీసే క్వారీ మాకొద్దు అడ్డుకున్న ఆరిమేనుపాడు గ్రామస్తులు



ఓజిలి (ప్రశ్న న్యూస్) ప్రాణాలు తీసే క్వారీ మైనింగ్ మాకొద్దు. ఇప్పటికే ఏళ్ల తరబడి నరకం అనుభవిస్తున్నాం. మళ్లీ అనుమతులిచ్చి మా బతుకులు నాశనం చేయొద్దు' అంటూ ఓజిలి మండల లోని ఆరిమేను పాడు గ్రామస్థులు గురువారం రాత్రి ఆందోళన దిగారు. వందలాదిగా గ్రామస్తులందరూ కదలి ప్రాణాలు తీసే క్వారీ మైనింగ్ మాకొద్దంటూ అలా కాదని పనులు చేపడితే మా ప్రాణాలు తీసుకోవడానికైనా సిద్ధమని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఎన్నో ఏళ్లుగా మూగజీవాలకు వ్యవసాయానికి అనుకూలంగా ఈ ప్రాంతాన్ని రైతుల సౌకర్యార్థం ఉంచాలని అధికారులను గ్రామస్తుల కోరుతున్నారు. మా విన్నపాన్ని విస్మరించి క్వారీ ఏర్పాటు చేస్తే ప్రాణ త్యాగాలకైనా సిద్ధమని భీష్మించారు. పరిస్థితిని తెలుసుకున్న నాయుడుపేట సీఐ, ఓజిలి ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి ఆరి మేను పాడు గ్రామానికి వెళ్లి ఇరువురితో మాట్లాడి అనుమతులు ఎలా వచ్చాయో పత్రాలు చూపించి వివాదాస్పదంగా మార్చవద్దని గ్రామస్తులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు. క్వారీ లీజు దారులను గ్రామానికి రావాలని గ్రామస్తులు ద్వారా పోలీసులు పిలిపించి చర్చలు జరుపుతున్నారు. అక్కడ క్వారీ యజమానులు , గ్రామస్తుల మధ్య వాగ్వాదావాతావరణం నెలకొంది. పోలీసులు కలగజేసుకొని ఈ పరిస్థితి తేలే వరకు పనులు నిలిపివేయాలని తెలిపారు.

## టెంపుల్ టూరిజానికి ప్రాధాన్యం

**విజయవాడ :** రాష్ట్రంలో స్టూడియోలు నిర్మించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. రాజమండ్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఏపీలో స్టూడియోలు నిర్మించాలని, ప్రభుత్వం రాయితీలు ఇస్తుందని వెల్లడించారు.ఏపీలో స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్స్ పెట్టండని, సింగిల్ విండోలో అన్ని అనుమతులు ఇస్తామని కందుల దుర్గేష్ చెప్పారు. త్వరలోనే సీఎం చంద్రబాబుతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సినీ ప్రముఖులతో సమావేశం ఉంటుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో షూటింగ్స్ మరింతగా పెరగాలని, సినీ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని మంత్రి చెప్పారు..అలాగే, నంది అవార్డుల ప్రదానంతోపాటు నంది నాటకాల ఉత్సవాలపై సైతం త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని దుర్గేష్ పేర్కొన్నారు.

పర్యాటక రంగంలో ఏపీని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహాయంతో నాలుగు టూరిజం ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే సినీ ప్రముఖులు డిప్యూటీ సీఎంతో భేటీ అయ్యారని, త్వరలోనే సీఎం చంద్రబాబును సైతం కలుస్తారన్నారు. ఇండస్ట్రీకి 60 శాతం ఆదాయం ఏపీ నుంచి వస్తోందని, అందుకే ఏపీలోనూ స్టూడియోలు నిర్మాణం కావాలని పిలుపునిచ్చారు. సినీ పరిశ్రమ తరలివస్తే పూర్తిగా సహకరిస్తామని దుర్గేష్ వెల్లడించారు.

## భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





మంథని (ప్రశ్న న్యూస్) పెద్దపెల్లి జిల్లా పరిధిలో సర్వే నిర్వహించి నెల రోజులలో భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి .సింగరేణి బుధవారం పేట భూసేకరణ సమస్యపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టరు సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలి. అని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అడిషనల్ కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సింగరేణికి సంబంధించి బుధవారం పేట గ్రామంలో 88 ఎకరాలు భూసేకరణ చేసి సింగరేణికి అప్పగించాల్సిన అవసరం ఉందని, అక్కడ భూ సేకరణకు సంబంధించి రికార్డుల అంశంలో సమస్యలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. బుధవారం పేట గ్రామంలో సర్వే నిర్వహించి భూసేకరణ సమస్యలను నెలరోజుల వ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సింగరేణి, , రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జేబీఎస్ పాఠశాల నూతన భవనాన్ని వెంటనే ప్రారంభించాలి

**ప్రజా సంఘాల డిమాండ్**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని జేబీఎస్ పాఠశాల నూతన భవనాన్ని ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ప్రజాసంఘాల నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన భవనం దాదాపు 90% పూర్తి అయ్యిందని ప్రహరి గోడ మరుగుదొడ్లు వంట గది తో పాటు మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేసి వెంటనే నూతన భవనాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు మాసాలు గడుస్తున్న భవనాన్ని ప్రారంభించకపోవడం విచారకరమని అన్నారు. ఇక్కడి విద్యార్థులు బాయ్స్ హై స్కూల్ కు చదువుకోవడం కోసం వెళుతున్నారని ఆక్కడ తరగతి గదులు విద్యార్థులకు సరిపోక ఇబ్బందులు తలెత్తుతున్నాయని విద్యార్థులు అంత దూరం వెళ్లలేక చదువులు మానేస్తున్నారని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నూతన భవనాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకొని పోరాటం నిర్వహిస్తామని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి నవీన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు రవి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బందెల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సీతారాం ఏచూరి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎల్లంకి జూనియర్ కళాశాలలో**

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సస్మరణ సభ**

**ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏ . మల్లేశం**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ మాజీ అధ్యక్షులు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏ . మల్లేశం అన్నారు. ఈ రోజున నర్సాపూర్ ఎల్లంకి జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సస్మరణ సభ నిర్వహించారు. అనంతరం వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సభకి ముఖ్య అతిథిగా ఏ . మల్లేశం హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి జీవితం విద్యార్థి దశ నుండి మొదలైంది అన్నారు తన చిన్న వయసులోనే ఎన్నో విద్యార్థి ఉద్యమాలు చేసి దేశంలో విద్యార్థి దశలో ఉన్నప్పుడే గొప్ప పేరు తెచ్చుకున్నారన్నారు. ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో చదివి గోల్డ్ మెడల్ సాధించారు అన్నారు విద్యార్థి ఉద్యమాల అనంతరం సిపిఎం పార్టీలోకి రావడం జరిగిందన్నారు తన జీవితాన్ని మొత్తం సిపిఎం పార్టీకి ప్రజాసేవకే అంకితం చేశారన్నారు. ఇలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. వారు మరణించిన వారి ఆశయాలు ఈ భారత దేశంలో ఇంకా బ్రతికే ఉన్నాయన్నారు. లిఎల్లంకి కళాశాల చైర్మన్ అశోక్ మాట్లాడుతూలి సీతారాం ఏచూరి చేసిన త్యాగాలు చాలా గొప్పవి అని కొనియాడారు. నేటితరం విద్యార్థులు యువకులు వారి యొక్క ఆశయాల కోసం వారు కోరుకున్న ప్రజాస్వామ్యం కోసం విద్యార్థుల పేద ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు నడవాలి అని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ సహాయ కార్యదర్శి కే . నాగరాజు, జిల్లా అధ్యక్షుడు సంతోష్, నాయకులు చరణ్, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజులుగా కంటి మీద కునుకు లేకుండా గణేష్ బందోబస్తు లో పాల్గొన్న జిల్లా పోలీసు సిబ్బందికి అభినందనలు

**జిల్లా ఎస్పీ శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ప్రశాంతంగా సాగిన వినాయక విగ్రహాల నిమజ్జనంవరుస నిమజ్జనాలతో వారం రోజులుగా కంటి మీద కునుకు లేని జిల్లా పోలీసులుఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా నిమజ్జన ప్రక్రియ పూర్తిక్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన సిబ్బందికి అభినందించినలు తెలిపిన ఎస్పీ గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన, నిమజ్జనం మరియు మిలాద్ ఉన్ నబీ పండుగల నిర్వాహణకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలుఈనెల 7వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలు అయన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. గడిచిన 12 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా పరిధిలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నవరాత్రి ఉత్సవాలు మరియు మిలాద్ ఉన్ నబీ పండుగ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవడం జరిగిందని ప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9 మరియు 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగింది. గణేష్ ఉత్సవాలు జరుగుతున్న సమయంలోనే తేది: 16-9-2024 నా మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఉత్సవ వేడుకల ర్యాలీలు కూడా నిర్వహించడం జరిగింది. దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించుకొని జయప్రదం చేయడం జరిగింది. నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి అన్ని వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన నిమజ్జనం మరియు మిలాద్ ఉన్ నబీ వేడుకలు అన్నింటికి గణేష్ మండలి లు మజీద్ కమిటీలు, విగ్రహ గణేష్ కమిటీలు మరియు అన్ని మతాల ప్రజలు, ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించడం జరిగింది. అదే విధంగా వివిధ శాఖల అధికారులు / సిబ్బంది ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ గ్రామ పంచాయతి. మున్సిపాలటి, అబ్కారీ శాఖ ఫైర్ సర్వీస్ మరియు ఎన్.సి.సి మరియు గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించడం జరిగింది.అలాగే పత్రిక ప్రతినిధులు ఎలక్ట్రానిక్ మీడియా / ప్రింట్ మీడియా సిబ్బంది అందరూ కూడా సహకరించడం జరిగింది. ఈ శుభ సందర్భంలో ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలుపుతున్నట్లు తెలియజేశారు. అలాగే రాబోయే పండుగలను కూడా అన్ని మతాలవారు పరస్పరం సహకరించుకుంటూ జరుపుకోవాలని కోరారు.

## ఆలయాల అభివృద్ధిపై మంత్రుల సమీక్ష



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ ధర్మాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అభివృద్ధి పనుల పురోగతి పై అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు.దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, బాసర దేవాలయ ఈవో విజయ రామారావు, వేములవాడ దేవాలయ ఈవో వినోద్, భద్రాచలం ఈవో రమాదేవి, స్థపతి ఎన్. వల్లి నాయగన్, ఎస్ఈ కె. దుర్గా ప్రసాద్, సహాయ స్థపతి పి. గణేషన్, ప్రధానార్చకులు ఉమేష్, కన్సర్వేష ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, పలువురు అర్చకులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ద

## బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ ఆధ్వర్యంలో ధర్పల్లి కొత్త బస్టాండ్ లో మహిళలు బస్టాండ్ నుండి ర్యాలీగా వచ్చి ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా బేషరతుగా 4016 రూపాయలు జీవన భృతిని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులో 98 శాతం మంది బీడీలు చుట్టే కార్మికులు , బీడీ ప్యాకర్స్ 6000 మంది ఉన్నారు. బీడీ చాటర్స్, ఆకు తంబాకు పంచే కార్మికులు, బ్రాంచ్ మునిమలు, ట్రై పిల్లర్స్, గంపవాల, వాచ్మెన్, బట్టి వాళ్ళ కార్మికులు 6 వేలకు పైగా ఉన్నారు. బీడీ కమిషన్ ఏజెంట్లు 8 వేల మందికి పైగా ఉన్నారు. విరందరికి ఇతర పరిశ్రమల కార్మికుల కంటే బీడీ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఉన్నాయి అంతేకాకుండా ఈ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ చేతినిండా పని లేదు సగం రోజులకు మాత్రమే పని దొరుకుతుంది కొన్ని కంపెనీలు నెలలో 4 నుండి 10 రోజులు మాత్రమే పని దినాలు ఉన్నాయి ఈ పరిస్థితులలో దినదిన గండంగా బీడీ కార్మిక కుటుంబాలు గడపడం తలకు మించిన భారమైంది అదేవిధంగా బీడీ ప్యాకింగ్ చేసే కార్మికులకు ఉత్పత్తి తగ్గడం వల్ల చేతినిండా పని లేక వారికి వచ్చే వేతనాలు సగానికి పైగా తగ్గాయి కుటుంబాలు గడవడం కష్టంగా మారింది. ఈ పరిస్థితులలో 2023 నవంబర్ నెలలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చింది రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ చేయూత పథకం కింద నాలుగు వేయిల పదహారు రూపాయలను ఇస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని గుర్తు చేస్తున్నామన్నారు. ఈ హామీని అమలు చేయాలని ధర్పల్లి మండల ఎమ్మార్వో మాలతి కి వినతి పత్రం ఇచ్చిన మహిళ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు సిపిఎంఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల కోసం పథకం..

- రూ.3,000 కడితే రూ.22.5 లక్షలు
- ఆడబిడ్డల కోసం పథకం.. రూ.3,000 కడితే రూ.22.5 లక్షలు

ఆడపిల్లల కోసం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అద్భుతమైన పాలసీని తీసుకువచ్చింది. అదే ఎల్ఐసీ కన్యా దాన్ పాలసీ. 13 నుంచి 25 సంవత్సరాల వరకు ఈ పాలసీ టెన్యూర్ ఉంటుంది. ఇందులో 25 ఏళ్లు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. ఏటా రూ.41,367 మీరు చెల్లిస్తే.. అంటే నెలకు రూ.3,447 కడితే మెచ్యూరిటీ సమయానికి రూ.22.5 లక్షలు వస్తాయి. 25 ఏళ్ల మెచ్యూరిటీ కాలానికి 22 ఏళ్లు మీరు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

# ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి పొంచి ఉన్నతుఫాన్ ముప్పు

- ఉత్తర, మధ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఈ నెల 24న అల్పపీడనం
- ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే చాన్స్
- వాతావరణ శాఖ హెచ్చరిక



**అమరావతి** ఆంధ్రప్రదేశ్ కు మరోసారి తుఫాన్ ముప్పు పొంచి ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర, మధ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఈ నెల 24న అల్పపీడనం ఏర్పడనుందని తెలిపింది. ఇది తీవ్రరూపం దాల్చి తుఫానుగా మారే అవకాశం ఉందని అంచనా వేసింది. దీనివల్ల ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని.. అలాగే, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పశ్చిమ వాయవ్య దిశగా వీస్తున్న గాలుల ప్రభావంతో శుక్రవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.కాగా, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏపీ అతలాకుతలమైన సంగతి తెలిసిందే. అమరావతి, విజయవాడ పట్టణాలు నీట మునిగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలు ఇల్లు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి.దీంతో ప్రజలు తాగేందుకు నీళ్లు, తినేందుకు ఆహారం లేక అల్లాడిపోయారు. దీని నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న క్రమంలో మరోసారి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని వాతావరణం చెప్పడంతో అధికారులు అప్రమత్తమవుతున్నారు.

# వాసవి డిగ్రీ కాలేజీలోమెగా జాబ్ మేళా

**తాడేపల్లిగూడెం :** తాడేపల్లిగూడెంలోని వాసవి జూనియర్ డిగ్రీ కళాశాలలో గురువారం




నిర్వహించిన మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువత భారీగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ ఎం రామకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన. ఈ జాబ్ మేళాకు కళాశాల విద్యార్థులతోపాటు తాడేపల్లిగూడెం, నిడదవోలు, తణుకు ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువత జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు 121 మంది హాజరు కాగా మొదటి విడతలో 23 మంది యువతను ఉద్యోగాలకు ఎంపిక చేసి నియామక పత్రాలను అందించారు. కళాశాలలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో ఇసోనేక్స్, రిపోర్టెడ్ ఫార్మా కంపెనీ, ఇండో ఎంఐఎం కంపెనీ, ఎన్జీ కంపెనీ, డీఎస్సీ, కొండయ్య సంస్థల నుంచి ప్రతినిధులు వచ్చి నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వి రమేష్, వినయ్, ఎస్.వై బాలు పాల్గొన్నారు.

# టీచర్లు క్లాస్ రూమ్‌లోకి ఫోన్ తీసుకెళ్తే కఠిన చర్యలు

టీచర్లు తరగది గదిలోకి ఫోన్లు తీసుకెళ్లొద్దని విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. సెల్ ఫోన్ తీసుకెళ్లొద్దనే ఆదేశాలున్నా కొందరు టీచర్ల తీరు మారట్లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల కలెక్టర్ల ఆకస్మిక తనిఖీల్లో పలువురు ఉపాధ్యాయులు ఫోన్ లోనే సమయం గడుపుతూ కనిపించారు. దీంతో మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. అత్యవసరమైతే హెచ్ఎం అనుమతి తీసుకోవాలని పేర్కొంది. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# పారిశుధ్య కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**కరీంనగర్** ఊరును శుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పలువురు పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య కార్డులు, బీమా పత్రాలు, విధుల నిర్వహణకు అవసరమైన రక్షణ సామగ్రి అందజేశారు. సఫాయి మిత్ర సురక్ష కింద కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని సుమారు 1300 మంది పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య కార్డులు అందిస్తామన్నారు. ఒక్కో కార్మికుడికి పంచాయతీ, మున్సిపల్ తరఫున రూ.440 చెల్లించి ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, జీవన జ్యోత కింద రూ.2 లక్షల వరకు ప్రమాద, సహజ మరణాలకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పనులకు వచ్చేటప్పుడు ఆరోగ్య కార్డులు వెంట తెచ్చుకోవాలని కార్మికులకు సూచించారు. విధులు ముగించుకున్న తర్వాత తప్పనిసరిగా స్నానం చేసి ఇళ్లకు వెళ్లాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. రాష్ట్రంలోనే తొలిసారిగా కరీంనగర్ జిల్లాలోని పారిశుధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఆసుపత్రికి ఆరోగ్య కార్డును వెంట తీసుకెళ్లి అన్ని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్మికులకు నెలకోసారి వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతోపాటు ఐరన్ , విటమిన్ సీ మాత్రలు అందించాలని వైద్యారోగ్య సిబ్బందిని కోరారు.

# గణేష్ నిమ్మజ్జనానికి తరలిరండి

## గంటాల పవన్ కుమార్







బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) వినాయక చవితి ఉత్సవాలు సాముహిక నిమజ్జనంతో ముగుసినను ఇప్పటికి కొన్ని మండపాలలో బోజ్జ గణపయ్యలు పూజలందుకుంటున్నారు.ఈ నేపథ్యంలో బడంగ్ పేట్ పరిధిలోని శ్రీ సాయిబాలాజీ హోమ్స్ పేస్ 2 లో స్వామి వివేకానంద యువజన సంఘం ఆద్వర్యంలో ప్రత్యేక మండపంలో కొలువైన బోజ్జ గణపయ్య ఘనంగా పూజలందుకుంటున్నాడు.

ప్రతి సంవత్సరం14 రోజులకు నిమ్మజ్జనం చేయడం ఆనవాయితిగా మారిందని ప్రతి రోజు ఉదయం సాయంత్రం కన్నుల పండగగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మండప నిర్వాహక సభ్యుడు గంటాల పవన్ కుమార్ తెలిపారు. అనంతరం సాయికుమార్ మాట్లాడుతు స్వామి వివేకానంద యువజన సంఘం ద్వార ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రులలో భాగంగా ప్రతి రోజు ఉదయం సాయంత్రం నిర్వహిఃచిన పూజ కార్యక్రమాలలో పోటీపడి పాల్గోన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వినాయక చవితి మొదలు నేటి వరకు మండప నిర్వాహణలో తమ శక్తి యుక్తులను ప్రదర్శించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రమించిన స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులకు, తమకు సహకరించిన భక్తులకు ధన్యవాధాలు తెలిపారు.ఇదిలా ఉండగా శుక్రవారం నాడు సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పద్మారావు, పద్మ కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

### భారీ ధర పలికిన లడ్డు

శ్రీ సాయిభాలాజీ హోమ్స్ పేస్ 2 రోడ్ నంబర్ 1 లో స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులచే ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు వేలం పాటలో రూ.53 వేలకు గణేష్ లడ్డును కే. రమేష్ రెడ్డి దక్కించుకున్నారు. ఇక శుక్రవారం నాడు నిర్వహించనున్న వినాయక నిమజ్జన శోభాయాత్రలో భక్తులు భారీగా పాల్గోనాలని నిర్వాహకులు కోరారు. నేడు నిర్వహించిన పూజ కార్యక్రమాలలో గంటాల ప్రవీన్ కుమార్, సంతోజు భరత్ కుమార్, రాంబాబు, ప్రశాంత్ కుమార్, రాజ్ కుమార్, మెహర్నాథ్, మనోహర్, రాజ్ రామేశ్వర్ రెడ్డి, ఉదయ్ కుమార్, రమేష్, సచేందర్, లక్ష్మినారాయణ తదితరుల పాల్గోన్నారు.

# జగన్ తీరు నచ్చకే...బయిటకు వచ్చేశా

**విజయవాడ :** బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ప్రకాశం జిల్లాలో వైఎస్ఆర్‌సీపీ గట్టి నాయకుడు. ఆయన పార్టీకి రాజీనామా చేయడం... వైసీపీ కి షాక్ అనే చెప్పాలి. అయితే.. పార్టీని వీడిన బాలినేని... వైఎస్ జగన్ నిర్ణయాలు.. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై భగ్గుమంటున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ ఏదీ సక్రమంగా జరగలేదన్నారు. సీఎంగా ఉన్నప్పుడు.. వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయాలను కూడా ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.పార్టీలో కొంత మంది కోటరీగా ఏర్పడ్డారని...వాళ్లకు తాను పార్టీలో ఉండటమే ఇష్టం లేదని అన్నారు బాలినేని. వాళ్లే తనపై కొన్ని క్రియేట్ చేసి ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని పదేపదే చెప్పినా పట్టించుకోలేదన్నారు. పైగా తనను నెగెటివ్‌గా తీసుకున్నారన్నారు బాలినేని. పార్టీ బాగుండాలని చెప్తే... నెగెటివ్‌గా తీసుకున్నారని వాపోయారు. ఒంగోలు ఎంపీగా మాగుంటల శ్రీనివాసులురెడ్డికి టికెట్ ఇప్పించేందుకు చాలా ఫైట్ చేశానని అన్నారు బాలినేని. అయితే... అప్పుడు తన మాటను ఎవరూ వినిపించుకోలేదని చెప్పారు. చిత్తూరు నుంచి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని తీసుకొచ్చి... ఒంగోలు ఎంపీగా నిలబెట్టారన్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెద్దనాయుకుడు అని వాళ్లకు ఫీలింగ్ ఉంటే మనం ఏం చేయగలమని అన్నారు బాలినేని. చెవిరెడ్డిని ఒంగోలు ఎంపీగా గెలిపించాలన్నది ఎంత వరకు కరెక్టో వారికే తెలియాలన్నారు. ఇదే కాదు.. పార్టీ తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని... అవన్నీ చూసి అసహ్యం కలిగిందన్నారు బాలినేని. అందుకే పార్టీ రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు.వైఎస్ జగన్ నిర్ణయాలను చాలాసార్లు విభేదించారన్నారు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి. మద్యం, ఇసుక విషయాల్లో.. జగన్ తీరు నచ్చలేదన్నారు. వాటి గురించి ప్రశ్నించినందుకు.. తనను దూరం పెట్టారన్నారు. తాను చేసేదే కరెక్ట్ అన్నట్టు జగన్ మాట్లాడేవారని అన్నారు. జగన్ తీరు నచ్చక...చాలాకాలంగా తాను వైసీపీకి దూరంగా ఉంటున్నానన్నారు. వైఎస్ఆర్‌సీపీలో కోటరీ ఉందని... అప్పుడూ ఉంది.. ఎప్పుడూ ఉంది... ఇంకా కూడా ఉంటుందని అన్నారు బాలినేని. ఆ కోటరీ వల్లే వైఎస్ఆర్‌సీపీకి నష్టం కలుగుతోందన్నారు. తాను కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్టు... ఢిల్లీ వెళ్లి మాట్లాడినట్టు కూడా ఆ కోటరీనే తప్పుడు ప్రచారం చేయించిందన్నారు. తనకు కాంగ్రెస్‌లో పిల్ల కాంగ్రెస్‌లో విలీనం అవుతుందనే ప్రచారం కూడా అక్కడి నుంచి తీసుకొచ్చిందేనన్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు చిల్లరగా విహేవ్ చేస్తున్నారని మండిపడ్డారు. ఆ పరిణామాలతో విసుగుచెంది.. ఒక పార్టీలో ఉండలేక రాజీనామా చేశానన్నారు బాలినేని.

పవన్‌ను కలిసిన తర్వాత... భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. జనసేన పార్టీలో ఎప్పుడు చేరుతానో తేదీ ప్రకటిస్తానన్నారు. మరోవైపు... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయడంతో.. ఒంగోలులో జనసేన కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి... పార్టీలోకి బాలినేనిని గ్రాండ్‌గా ఆహ్వానిస్తామంటున్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ మధ్య లేఖల యుద్ధం

**న్యూఢిల్లీ :** దేశంలోని రెండు అగ్రపార్టీల మధ్య లేఖల యుద్ధం సాగుతోంది. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రిజర్వేషన్లపై చేసిన ప్రకటన తర్వాత బీజేపీ, దాని మిత్ర పక్షాల నేతలు రాహుల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోడీకి లేఖ రాశారు. కేంద్రమంత్రి రవ్‌నీత్ బిట్టూ.. రాహుల్‌ను నంబర్ వన్ టెర్రరిస్ట్‌గా అభివర్ణించారని.. బీజేపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే.. రాహుల్ పై దాడి చేస్తామని బెదిరించారని ఆ లేఖలో పేర్కొన్నారు. మరో ఎమ్మెల్యే రాహుల్ నాలుక కోస్తే 11 లక్షలు రివార్డు ఇస్తానని ప్రకటించారని.. ఇది చాలా దారుణమని ఖర్గే.. ప్రధానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇవి భారత ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా ఉన్నందున అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.ఖర్గే రాసిన లేఖపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించారు. గతంలో ప్రధాని మోడీని రాహుల్‌గాంధీ విమర్శిస్తే ఖర్గే ఎందుకు మాట్లాడ్డం లేదని నడ్డా ప్రశ్నిస్తూ.. లేఖ విడుదల చేశారు. విదేశాల్లో భారత్‌ను చులకన చేయడం మానుకోవాలని నడ్డా సూచించారు. మోడీ తల్లిదండ్రులను కూడా వదిలిపెట్టకుండా దుర్భాషలాడారని.. ఆ సందర్భాల్లో ఖర్గే ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానిపై కాంగ్రెస్ నేతలు అభ్యంతరకర పదాలు ఉపయోగించారని నడ్డా లేఖలో ప్రస్తావించారు.పాకిస్తాన్ అనుకూల.. భారత వ్యతిరేక శక్తుల మద్దతు రాహుల్ కూడగడుతున్నారన్న బీజేపీ అధ్యక్షుడు.. దేశంలో కుల రాజకీయాలను రాహుల్ రెచ్చగొడుతున్నారని విమర్శలు గుప్పించారు. రాహుల్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గర్వపడుతుందని నడ్డా ప్రశ్నించారు. దేశ ప్రయోజనాల కోసం పని చేయడానికి మీకు జ్ఞానం, శక్తిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని నడ్డా లేఖలో పేర్కొన్నారు. పదేళ్ల వ్యవధిలో దేశప్రధాని మోడీని.. కాంగ్రెస్ నేతలు 110 సార్లు దుర్భాషలాడారని.. ఇందులో కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా పాలుపంచుకోవడం దురదృష్టకరమని నడ్డా అన్నారు.ద

# పౌష్టికాహారమే ఆరోగ్యానికి మేలు

- ఎమ్మెల్యే శ్యాంబాబు
- పోషణ మాసోత్సవ కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ లలిత

**పత్తికొండ** పౌష్టికాహారం తీసుకో వడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని పత్తికొండ నియోజవర్గం ఎమ్మెల్యే శ్యాంబాబు అన్నారు పత్తికొండ పట్టణంలో గల ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణలో ఐసిడిఎస్ సిడిపిఓ లలిత ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించి గర్భి ణులు, బాలింత లు, చిన్నారులు పౌష్టిక ఆహారము మరియు కూర గాయలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు చిరు ధాన్యాలు, తీసుకో వడం వలన కలిగే లాభాలను వివ రించారు అనంతరం,ఆర్డీవో నీలపు రామలక్ష్మి పాల్గొని వారు మాట్లాడుతూ పౌష్టికాహార లోపం వల్ల మాతా, శిశు మరణాలు, బరువు తక్కువ పిల్లలు జన్మిస్తున్నారు. ఆరేళ్లలోపు చిన్నారులలో ఎదుగుదల సరిగా ఉండటం లేదు. మహిళలు, కిశోరా బాలికలలో రక్తహీనత సమస్య వెంటాడుతూనే ఉంది. వీటి నివారణకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పౌష్టికాహార మిషనను ప్రారంభించింది. పౌష్టికాహార మాసోత్సవాన్ని నిర్వహిస్తూ, అంగనవాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహార ప్రాధాన్యం, సమస్య నివారణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలపై కుటుంబ సభ్యులకు సైతం అవగాహన కల్పించాలని, 18 ఏళ్లు నిండకుండా ఎవరైనా గ్రామాల్లో పెళ్లిళ్లు చేస్తే తమ దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, టిడిపి నాయకులు, సాంబశివారెడ్డి, రామనాయుడు, బత్తిని లోకనాథ్, శ్రీధర్ రెడ్డి, బత్తిని వెంకట రాముడు, బీటీ గోవిందు , కె. పి బ్రహ్మయ్య, మీరాహుస్సేన్ , కొత్తూరు నాగేష్ , సత్య ప్రకాష్ ,పాల్గొన్నారు.

# జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

## -ఏ. చంద్రశేఖర్



కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్) ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలని మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి 10 జిల్లాలలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్ర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో మాదిగ సంఘాల వికాస ఆధ్వర్యంలో ఉమ్మడి పది జిల్లాల్లో ప్రస్తుతం 33 జిల్లాలలో ఈ యాత్ర ఉంటుందని, ఈ కార్యక్రమనికి దళిత బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం వారి జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్ కల్పించాలని కొన్ని జిల్లాలలో మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయమని, ఈ కమిటీ మాదిగ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీ విజ్ఞప్తి చేశారు. గురువారం మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా సంగారెడ్డి పట్టణానికి చేరుకున్న యాత్రనుద్దేశించి పిడమర్తి రవి మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాలవారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద కులాలకు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం తక్కువగా ఉందని మాదిగలు, లంబాడీలు, మాలలకు, ముదిరాజ్ లకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. మాదిగ ఐక్య కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా గురువారం రాత్రి జిల్లా చేరుకుంటుందని ఈనెల 30న భువనగిరిలో ముగింపు సభ ఉంటుందనన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కోలన్ రాజశేఖర్ రెడ్డి, గజ్జెల్లి మల్లికార్జున్, సతీష్ మాదిగ, బచ్చులకూర బాలరాజు, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మోదుగు జోగారావు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జేర్రిపోతుల సాయన్న మాదిగ, మాదిగ జేఏసీ ఓయూ అధ్యక్షులు జోగు గణేష్, కళాకారులు మాదిగ పిడమర్తి రాంబాబు, గద్దల రమేష్, వజిత్, గణేష్ కథ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారంటీలతో కాంగ్రెస్... మహిళలకు నజరానాతో బీజేపీ

**ఛండీఘడ్** హర్యానా దంగల్ హీటెక్కిస్తోంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో బీజేపీతోపాటు కాంగ్రెస్, ఆప్ ప్రచారంలో దూసుకెళ్తున్నాయి.. అంతేకాకుండా మాటల తూటాలు పేలుస్తూ హీటెక్కిస్తున్నాయి. హర్యానాలోని మొత్తం 90 స్థానాలకు అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ తరుణంలో ఎలాగైనా మళ్లీ అధికారాన్ని దక్కించుకోవాలని బీజేపీ మాస్టర్ ప్లాన్ తో ముందుకు సాగుతోంది.. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. లాడ్లీ లక్ష్మి యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తామని భారతీయ జనతా పార్టీ హామీ ఇచ్చింది. లాడ్లీ లక్ష్మి పథకం నుంచి.. అగ్నివీర్ ఉద్యోగాల వరకు ఎన్నో హామీలనిచ్చింది.హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం సంకల్ప పత్ర పేరిట.. భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడు జెపి నడ్డా గురువారం రోహ్‌తక్‌లో పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. పార్టీ మేనిఫెస్టోను ఖచ్చితంగా అమలు చేస్తామని.. ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా నెరవేరుస్తుందని నడ్డా హామీనిచ్చారు.

### బీజేపీ మెనిఫెస్టోలో కీల అంశాలు..

లాడ్లీ లక్ష్మి యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తామని బీజేపీ హామీనిచ్చింది. ఖార్ఖోడాలో పారిశ్రామిక మోడల్ టౌన్‌షిప్ తరహాలో 10 పారిశ్రామిక నగరాల ఏర్పాటు హర్ ఘర్ గృహిణి యోజన కింద రూ. 500కే గ్యాస్ సిలిండర్ హర్యానాకు చెందిన ప్రతీ అగ్నివీర్‌కు కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం.

ఎస్సీ-ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన హర్యానా విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఏదైనా ప్రభుత్వ మెడికల్ లేదా ఇంజినీరింగ్ కాలేజీలో చదవడానికి స్కాలర్‌షిప్‌లు ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. 24 పంటలకు కనీస మద్దతు ధర కల్పన పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 5 లక్షల వరకు ఇళ్లు నిర్మిస్తామని బీజేపీ పేర్కొంది.

ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పింది. గ్యారెంటీలతో కాంగ్రెస్.. కాగా.. కాంగ్రెస్ పార్టీ సైతం గ్యారెంటీలతో ప్రచారం ముమ్మరం చేసింది. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు.. తెలంగాణలో ఆరు గ్యారంటీలు ప్రకటించి అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అదే తరహాలో హర్యానా ప్రజలకు ఏడు గ్యారంటీలను ఇచ్చింది. ఆప్ కూడా పలు హామీలతో ప్రచారంలో దూసుకెళ్తోంది

# ఫోన్ బ్లాక్ చేసిన ప్రియుడి కారు దగ్ధం

**- ప్రియురాలి ఆగ్రహం**



**మచిలీపట్నం** ప్రేమించి మోసం చేయడమే కాకుండా.. బంగారు ఆభరణాలు తీసుకున్న ప్రియుడిపై ప్రియురాలు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రియుడికి సంబంధించిన కారుకు మంటపెట్టింది. ఇదివరకే పెళ్లయిన అతడు తనను ప్రేమించి మోసం చేశాడు. అంతేకాకుండా ఒంటిపై ఉన్న నగలు తీసుకుని తాకట్టు పెట్టుకున్నాడు. తీరా డబ్బులు అడిగితే పరారయ్యాడు. నంబర్ బ్లాక్ చేయడంతో అతడి ఇంటికి వెళ్లి కారును దగ్ధం చేసింది. ఈ సంఘటన మచిలీపట్టణంలో చోటుచేసుకుంది. కృష్ణాజిల్లా మచిలీపట్టణానికి చెందిన చలమలశెట్టి అనూష, స్థానిక బిల్డర్ విజయ్ ఇద్దరూ ఏడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. కలిసి చెట్టాపట్టాలేసుకుని తిరగడమే కాకుండా ఇద్దరూ ఒక్కటే అన్నట్టు బతికారు. సవ్యంగా సాగుతున్న వీరి మధ్య కొన్నాళ్లుగా విబేధాలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆరు నెలలుగా వీరిద్దరి మధ్య ఘర్షణ తీవ్రస్థాయికి చేరింది.అయితే ప్రేమించుకుంటున్న సమయంలోనే అనూషకు చెందిన బంగారాన్ని విజయ్ పలుసార్లు తాకట్టు పెట్టి కొన్నాళ్లకు తిరిగిచ్చేవాడు. ఇటీవల ఐదోసారి కూడా 15 లక్షలు విలువ చేసే బంగారం విజయ్‌కు అనూష ఇచ్చింది. అతడు బంగారం తాకట్టు పెట్టుకున్నాడు. అంతేకాకుండా 10 లక్షల నగదు కూడా ముట్టచెప్పింది. అయితే ఆ డబ్బులు, బంగారం వారాలు గడుస్తున్నా విజయ్ తిరిగివ్వలేదు. వాటి విషయమై అడుగుతుంటే అనూషతో గొడవకు దిగాడు.ఈ క్రమంలో పెళ్లి చేసుకుంటానని చెప్పిన విజయ్ మరొక పెళ్లయిన అనిత అనే అమ్మాయితో సంబంధం నడుపుతున్నాడు.ఈ విషయంతో కొన్నాళ్లుగా విజయ్ అనూషను దూరం పెట్టసాగాడు. అనూష ఎన్నిసార్లు ప్రయత్నాలు చేసినా కలిసేందుకు విముఖత చూపడం.. ఫోన్ బ్లాక్‌లో పెట్టాడు. ఏం చేయాలో పాలుపోక అనూష పట్టణంలోని విజయ్ ఇంటికి చేరుకుంది. విజయ్‌పై కోపంతో అతడి ఇంటి వద్ద ఉన్న కారును పెట్రోలు పోసి తగలుపెట్టేసింది. అనంతరం అనూష నేరుగా చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని జరిగిన విషయం తెలిపింది. తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరింది. విజయ్ నుంచి తన డబ్బు, ఆభరణాలు విడిపించాలని విజ్ఞప్తి చేసింది. మరి ఈ కథ ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

# గ్రామాల స్వచ్ఛతే మన అందరి బాధ్యత

**రుద్రవరం :** గ్రామాల స్వచ్ఛతే మన అందరి బాధ్యత అని ఇన్చార్జి ఎంపీడీవో వరలక్ష్మి తెలిపారు. మండల కేంద్రమైన రుద్రవరంలోని ఒకటవ సచివాలయం, మండల పరిషత్తు కార్యాలయం వద్ద లేదు మూడవరోజు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ఆయా శాఖల అధికారులు స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పై ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మూడు రోజులుగా మండలంలోని గ్రామ పంచాయతీల నందు స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్యం తదితర వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని ఆమె శేఖర్ అధికారులు పంచాయతీ కార్యదర్శులకు సచివాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వెంకట రాముడు ఈవో సుబ్బారావు ఉపాధి సిబ్బంది సచివాలయం సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలపై రామ్ నాథ్ కోవిధ్ గారి

# రిపోర్ట్‌లో వాస్తవాలు లేవు

**- క్యాబినెట్ మీటింగ్ పెట్టి చర్చించే ముందు ప్రజలకు గూడ వస్తావాలు తెలియజేయాలి**

**- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్**




**హైదరాబాద్** ఒకేదేశం ఒకే ఎన్నిక గురించి క్యాబినెట్ మీటింగ్ పెట్టి చర్చించే ముందు ప్రజలకు గూడ వస్తావాలు తెలియజేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేసారు.గురువారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ రామ్ నాథ్ కోవిధ్ గారి రిపోర్ట్ లో వాస్తవాలు లేవు ఆ కమిటీ దేశం లో ఎవరిని కలిసి మాట్లాడారు ఎక్కడ మీటింగ్ పెట్టారు అనేది క్లారిటీ లేదన్నారు.జమిలి ఎన్నికలు పెట్టాల్సి వస్తే 18 సవరణలు చేయాల్సి వస్తది ఇపుడు జరుగుతున్న 4 రాష్ట్రాలలో ఒకే సారి ఎన్నికలు జరుపలేఖ పోతున్నారు దేశం అంత ఒకేసారి ఎలా సాధ్యం,బీజేపీ నాయకులు ప్రజలను తప్పు తోవ పట్టిస్తున్నారు 2/3ఆమోదం తెలుపలి లోక్ సభ లో 362 ఎంపీల మద్దతు, రాజ్యసభ లో 164 ఎంపీ ల మద్దతుకావాలి,14రాష్ట్రాలు సపోర్ట్ చేయాలి.బీజేపీ నాయకులు ప్రజల ద్రుష్టి మల్లించడానికి ఇటువంటి డైవెర్షన్ రాజకీయాలు చేస్తున్నారు ఒకే దేశం ఒకే ఎన్నిక అని చెప్పడానికి ఈజీ గా,వినడానికి చాలా బాగుంది కాని చాలా సవరణలు చేయాల్సి వస్తుంది.గతం లో పెద్ద నోట్ల రద్దు గూడ ఇదే విదంగా ఎవరికీ తెలియకుండా చేశారు దాని వల్ల ఎంత లాభం జరిగింది ఎన్ని లక్షలు కోట్లు నల్ల ధనం వచ్చింది.బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలి జమిలి ఎన్నికల పై ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం ఒకేసారి ఎన్నికలు మంచివే... కానీ సాధ్యసాధ్యాలు ఆలోచించాలి..రాష్టాల ఆమోదం లేకుండా జమిలి ఎన్నికలు నిర్వహణ అసాధ్యం... ఎందుకంటె ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, పరికరాలు, సిబ్బంది కూడా సరిపడ ఉండాలి.కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు నిర్వహించే సత్తా ఉన్నప్పుడు... మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ఒకే సారి ఎందుకు నిర్వహించ లేదు.. ప్రపంచంలో 194 దేశాలున్నాయి. కేవలం 10దేశాల్లోనే జమిలి ఎన్నికలు నడుస్తున్నాయి.. లోక్‌సభ పదవీకాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 83, అసెంబ్లీల పదవీకాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 172లో.. మూడేసి సెక్షన్లను ప్రధానంగా సవరించాల్సి ఉంటుంది.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై

# దిశ సమావేశంలో రఘునందన్ రావు ఫైర్

**సంగారెడ్డి** గురువారం జరిగిన దిశ సమావేశంలో ఎంపి రఘునందన్ రావు పాల్గొన్నారు. ప్రభుత్వ భూముల కబ్జాలపై అయన మండిపడ్డారు. మున్సిపల్ కమిషనర్లు గైర్హాజరు కావడంపై ఎంపి రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రయివేటు సర్వే నంబర్లో అనుమతి తీసుకుని ప్రభుత్వ భూమిలో ఇండ్ల నిర్మాణం చేస్తున్నారు. వందల అపార్ట్మెంట్లు ప్రభుత్వ భూమిలో నిర్మాణం అవుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు వెనువెంటనే ఇంటి నెంబర్లు ఏలా వస్తున్నాయి. ఏదైనా జరిగితే అమాయకులు బలి అవుతున్నారని అయన అన్నారు

# స్టీల్ బ్రిడ్జ్‌పై ఆకతాయిల హల్ చల్

**హైదరాబాద్** ఆర్టీసీ క్రాస్ రోడ్ నాయిని నర్సింహారెడ్డి స్టీల్ బ్రిడ్జ్ పై బైకులతో ఆకతాయిలు విన్యాసాలు హద్దు దాటుతున్నాయి. స్టీల్ బ్రిడ్జ్ పై పోలీసుల నిఘా వైఫల్యం తో ఆకతాయిలు రోజు రోజుకి రెచ్చిపోతున్ఆరు. సరైన నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో స్టంట్ లు నిర్వహిస్తున్నా, చిక్కడపల్లి పోలీసులకు పట్టింపు లేకుండా పోయింది.,

# టీటీడీ నెయ్యిలో జంతువుల కొవ్వుంది

**నెల్లూరు** లడ్డూల తయారీ అంశంపై టీడీపీ ఏపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి మరో విషయం బయట పెట్టారు.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్న ట్లు ఎన్డీడీబీ కాల్ఫ్ ల్యాబ్ నిర్ధారిం చిందని చెప్పారు. జులై 8న ల్యాబ్ కు పంపించగా అదేనెల 17న ఎన్డీ డీబీ కాల్ఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చింద ని అన్నారు.ఆవు నెయ్యిలో సోయా బీన్, పొద్దు తిరుగుడు,ఆలివ్, గోధు మ బీన్ తో పాటు మొక్కజొన్న, పత్తి గింజలతోపాటు చేప నూనె, బీఫ్టాలో, పామాయిల్, పంది కొవ్వు కూడా ఇందులో వాడినట్లు నివేదికలో స్పష్టమైందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ల్యాబ్ ద్వారా వైసీపీ తీరు బయ టపడిందని తెలిపారు. నెయ్యి కొనుగోళ్లలో ఎటువంటి నాణ్యత పాటించలేదని కొన్ని ఆధారాలు చూపించారు.

# ఒకరు సస్పెండ్.. మరొకరికి షోకాజ్




**ఖమ్మం** ఖమ్మం జిల్లా, ముదిగొండ మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం నాడు ఆదేశించిన అదనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేసారు. విధులకు హాజరు కాని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేసి, చర్యలు తీసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విధులకు హాజరు కాని సీనియర్ అసిస్టెంట్ రాజపుత్ర బాలజీ తుల్ జా సింగ్ ను సస్పెండ్ చేసారు. సెలవు పెట్టకుండా విధులకు హాజరు కాని ఎంపీడీవో శ్రీధర్ స్వామి కి షోకాజ్ నోటీసులు జారీ చేసారు.

# పవన్‌తో బాలినేని భేటీ

**తాడేపల్లి** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి భేటీ ముగిసింది. దాదాపు గంటకు పైగా వీరిద్దరూ చర్చించారు. పవన్‌తో భేటీ అనంతరం మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిశానని.. పవన్ కళ్యాణ్ తనను పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. త్వరలో మంచిరోజు చూసి పార్టీలో చేరతాను.. ఒంగోలులోనే పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరుతానని చెప్పారు. ఒంగోలులో తనతో పాటు పలువురు నేతలు జనసేనలో చేరతారన్నారు. వైఎస్ ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి వచ్చానని.. వైఎస్ఆర్ మరణానంతరం మంత్రి పదవిని వదిలి జగన్ వెంట నడిచానని బాలినేని అన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన వైఎస్ కుటుంబానికి అండగా ఉండటం కోసమే రాజీనామా చేసి వైసీపీలోకి వచ్చానని చెప్పారు.తనతో పాటు 17 మంది రాజీనామాలు చేసి జగన్ వెంట నడిచారు.. అందరూ రాజీనామాలు చేసి అధికార పక్షాన్ని వదిలి ప్రతిపక్షంలోకి వచ్చామని పేర్కొన్నారు. విశ్వసనీయత అని ఎప్పుడు చెప్పే జగన్.. ఆయన కోసం రాజీనామాలు చేసి వచ్చిన 17 మందిలో ఒక్కరికైనా మంత్రి పదవి కొనసాగించారా అని బాలినేని ప్రశ్నించారు. వైఎస్ మీద ప్రేమతో ఎన్ని ఇబ్బందులు ఉన్నా వైసీపీలోనే ఉన్నానని.. గతంలోనే పవన్ వైసీపీలో బాలినేని లాంటి మంచి వ్యక్తులు ఉన్నారని చెప్పారు. ఎన్నికల ముందు కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల జనసేనలో చేరలేకపోయానని బాలినేని అన్నారు. ఏ డిమాండ్స్ లేకుండానే జనసేన పార్టీలో చేరుతున్నా.. కూటమి నేతలతో కలసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని బాలినేని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జనసేనలో ఉన్న ప్రతీ కార్యకర్తను కలుపుకుని పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనను పార్టీలోకి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. గతంలో జగన్‌ను ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాత్రమే కలిశానని.. రాజకీయాల్లో తన ఆస్తులు పోగొట్టుకున్నానని చెప్పారు. తాను వైసీపీ నుండి బయటకు వచ్చి ఆ పార్టీని విమర్శించటం తన క్యారెక్టర్ కాదని బాలినేని అన్నారు. వాళ్ళు తనపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తే అందరి విషయాలు బయట పెడతానని తెలిపారు. ప్రజా తీర్పు మేరకు ఎమ్మెల్యే అయిన వ్యక్తికే అన్నీ హక్కులు ఉంటాయి.. తాను పవర్ కోసం పాకులాడే వ్యక్తిని కాదని పేర్కొన్నారు. ఒక్క డిమాండ్ కూడా పవన్ ముందు ఉంచలేదు.. పవన్ ను కలవకముందే రాజీనామా చేసి వచ్చానని అన్నారు. వైఎస్ఆర్ కోసమే గతంలో అన్నీ ఇబ్బందులు భరించా.. బాధతో తన కళ్ళలో నీళ్ళు కూడా ఇంకిపోయాయని చెప్పారు. పార్టీలోని కోటరీ వల్లే పార్టీకి ఈ పరిస్థితి నెలకొందని సూచించారు. సమస్యలు ఏవైనా జగన్ దృష్టికి తీసుకువెళ్తే ఆయన వ్యతిరేకంగా తీసుకున్నారు.. జనసేన పార్టీకి గట్టి నాయకులు వస్తానంటే తీసుకువస్తామని బాలినేని చెప్పారు. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలు రుజువు చేయాలని సీఎం చంద్రబాబుకే లేఖ రాయడం జరిగిందని బాలినేని పేర్కొన్నారు.

# గల్ఫ్ కార్మికుల ఆత్మ బంధువుకు సన్మానం



**జగిత్యాల :** తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై సెల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఈ. చిట్టి బాబును బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సెక్రెటేరియట్ లోని మంత్రి కార్యాలయంలో సన్మానించారు.

టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు మంద భీంరెడ్డి, గల్ఫ్ జెఏసి నాయకులు చెన్నమనేని శ్రీనివాస రావు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బెంజి సర్కిల్ రాజ దర్బార్

# హోటల్‌కు నోటీసులు

**విజయవాడ** బెంజిసర్కిల్ లో ఉన్న రాజదర్బార్ హోటల్ లో అధికారుల తనిఖీలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ, ఫైర్, శానిటేషన్ అంశాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా హోటల్ నడుపుతున్నట్లు గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను పట్టించుకోకపోవడంతో ఆహార పదార్థాలు సీజ్ చేసారు. మూడేళ్లుగా ఎటువంటి అనుమతులు లేకుండా దర్జాగా హోటల్ నిర్వహిస్తున్నారు. ప్రమాదకరమైన పదార్థాల వాడుతున్నట్లు భావించిన తినే పదార్థాలను ల్యాబ్ కు పంపించారు. ప్రమాదం జరిగితే భద్రత ఏదని ఫైర్ అధికారులు ప్రశ్నించారు. హోటల్ ఎందుకు సీజ్ చేయకూడదో వివరణ ఇవ్వాలని యజమాని వేగే వెంకటేశ్వరరావుకు నోటీసులు జారీ చేసారు

## ప్రజలకు ఆరోగ్యకరమైన

# వాతావరణాన్ని కల్పించండి

**- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ** వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు, బుడమేరు వంతెన, పైపుల్ రోడ్, ఉడా కాలనీ, న్యూ రాజీవ్ నగర్, కండ్రిక జర్నలిస్ట్ కాలనీ, 33 తోముల రోడ్డు, ఆంధ్రజ్యోతి రోడ్డు, పి ఎన్ టి కాలనీ వాంబే కాలనీ, పైపుల్ రోడ్ జంక్షన్ ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని సైడ్ డ్రైన్లలో పూడికలు ఎప్పటికప్పుడు తీసివేయాలని రోడ్లన్నీ పరిశుభ్రంగా ఊడవాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసేయాలని, రోడ్లన్నీ నీళ్లతో శుభ్రపరచాలని, నీటి నిల్వలు ఎక్కడ లేకుండా చూసుకోవాలని, ఎక్కడైనా వరదనీటి నిల్వలు ఉన్నచో వెంటనే వాటర్ పంపులతో తీసేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ, దోమలు, వాటి వల్ల కలుగు వ్యాధులను యాంటీ లార్వే ఆపరేషన్లు నిరంతరం చేస్తూ, అధికారులు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన నూతన ఎన్నికల కమిషనర్

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా నియమితులైన మాజీ ఐయేఎస్ అధికారిణి రాణీ కుముదినీ దేవి గురువారం నాడు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసారు.

# 'సిక్కోలులో బాబాయ్, అబ్బాయ్ మార్క్

**శ్రీకాకుళం :** బాబాయ్ అబ్బాయిలపై సిక్కోలు జిల్లా అభివృద్ధి మంత్రం ఆధారపడి ఉంది. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులకు పదవులు వచ్చాయని అంతా అన్నారు. జిల్లా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని ప్రజలు భావిస్తున్నారు. రామ్మోహన్ నాయుడు గత పదేళ్లుగా శ్రీకాకుళం ఎంపీగానే ఉన్నారు. ఆయన పార్లమెంటులో వివిధ సమస్యలపై గళం విప్పడంతో ప్రధాన మంత్రి మోదీ దృష్టిలో పడ్డారు. అంతేకాకుండా సీనియర్ కేంద్ర మంత్రులతో కూడా ఆయనకున్న సత్సంబంధాలే ఇప్పుడు సిక్కోలు జిల్లా అభివృద్ధికి ఆస్కారం ఏర్పడనుంది. ప్రధానంగా జిల్లాలోని ఆముదాలవలస, పలాస, రైల్వే స్టేషన్లు అభివృద్ధికి ఆస్కారం ఏర్పడిందిశ్రీకాకుళం రోడ్ మీదుగా నడిచే వివిధ రైళ్లుకూడ అక్కడ స్టేషన్ లో నిలిచేందుకు కృషి చేశారు. కేవలం శ్రీకాకుళం జిల్లాపైన కాకుండా రాష్ట్రంపై రామ్మోహన్ నాయుడు దృష్టి సారించారు. మొన్నటికి మొన్న విజయవాడ ఎయిర్ పోర్టులో ప్రత్యేక మార్గాన్ని ప్రారంభించారు. దేశంలో తొలిసారి అని ప్రకటించారు. ఇక రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో కొటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, సారవకోట మండలాల్లో ఏడు లిఫ్ట్ ఇరిగేషన్లు పడకేయగా వాటిన్నింటిని పునరుద్ధరించారు. కొత్తగా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసి ఈ ఏడాది సుమారు రెండు వేల ఎకరాలకు నీరందించేందుకు కృషి చేశారు. ఇక గత ఐదేళ్లుగా గొట్టా బ్యారేజ్ నుంచి పలాస నియోజకవర్గంలోని వజ్రపుకొత్తూరు మండలానికి సాగునీరు గగనమైంది. దాదాపు అరకోటి రూపాయలతో ఎడమకాలువ మరమ్మత్తు పనులు చేపట్టి వంశధార సాగునీరు శివారు ప్రాంతాలకు అందివ్వడంతో ఆప్రాంతీయుల్లో ఆనందం పొంగి ప్రవహించిందిటెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. కొత్తమ్మ తల్లి జాతర సంబరాలు ప్రభుత్వం నిర్వహించడమే కాకుండా దాదాపు కోటి రూపాయలు మంజూరుకు కృషి చేశారు. ఇలా ప్రభుత్వం ఏర్పడిన తొలి వందరోజుల్లో బాబాయ్, అబ్బాయ్ తమ మార్కును చూపించారని స్థానికంగా వినిపిస్తోంది. విశాఖకు రైల్వే జోన్ డిమాండ్ అర్ధ శతాబ్దంపైగా ఉంది. ఇప్పటికి 55 ఏళ్ల కిందట విశాఖకు రైల్వే జోన్ కావాలని ఆనాటి విశాఖ లోక్ సభ సభ్యుడు తెన్నేటి విశ్వనాథం పార్లమెంట్లో గళమెత్తారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం సమయంలో కొత్త జోన్లు ప్రకటించినా విశాఖకు ఆ అదృష్టం దక్కలేదు. ప్రధానిగా వాజ్ పేయ్ హయాంలోనూ మరికొన్ని రైల్వే జోన్లను ఇచ్చారు. అయినా కూడా విశాఖ పేరు ప్రస్తావనకు లేదు, విభజన హామీలలో చివరికి చోటు దక్కింది. ఆంధ్రప్రదేశ్ రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. కానీ ఇంకా రైల్వే జోన్ కూతను మాత్రం విశాఖ వాసులు వినలేదు. విశాఖ రైల్వే జోన్ ఇచ్చేశామని 2019 ఎన్నికల ముందు కేంద్రం ప్రకటించింది. కానీ అయిదేళ్లలో అడుగు ముందు పడలేదు. దానికి వైసీపీ ప్రభుత్వం భూమి చూపించలేదని కేంద్రంపేర్కొంది. తాము భూమి ఇచ్చామని వైసీపీ చెప్పింది. ఎక్కడ గ్యాప్ ఉందో తెలియదు కానీ అలా ఆ ప్రాజెక్ట్ అయితే నిలిచిపోయిందిప్రస్తుతం ఏపీలో, కేంద్రంలో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. దాంతో బీజేపీ రైల్వేజోన్ ఇవ్వడం పెద్ద సమస్య కాదు. ఏపీ సీఎం చంద్రబాబుకూడా అడిగి తెచ్చుకోగలరు. కానీ ఆలస్యం మాత్రం అలాగేకొనసాగుతోంది. విశాఖ రైల్వే జోన్ అదిగో ఇదిగో అనికేంద్రం గడచిన మూడు నెలలలో ప్రకటనలు చేస్తున్నారు. తాజాగా విశాఖకు మరో వందే భారత్ రైలు మంజూరు చేసిన సందర్భంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రైల్వే జోన్ మీద మళ్లీ ఊరించే ప్రకటన చేశారు. విశాఖ రైల్వేజోన్కు త్వరలోనే భూమిపూజ నిర్వహిస్తామని చెప్పారు. దానికి ఒక ముహూర్తం కూడా ఆయన ప్రకటించారు. దసరా పండుగ తరువాత పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. దీంతో పదేళ్ల ఎదురుచూపులకు దసరా తర్వాత ఐనా తమకు శుభవార్త వస్తుందా అని ఉత్తరాంధ్ర వాసులు ఆలోచిస్తున్నారు.విశాఖకు రైల్వే జోన్ వస్తే తెన్నేటి కల సాకారం అవుతుందని అంటున్నారు. ఇక విశాఖపట్నం రైల్వే జోన్కు సంబంధించి రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే రైల్వే జోన్ హెడ్ క్వార్టర్స్ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రైల్వే జోన్ కార్యాలయం కోసం టీడీపీ కూటమి విశాఖలో ఇప్పటికే 52 ఎకరాలను కేటాయించిన క్రమంలో ఇక కేంద్రానిదే ఆలస్యం అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఈ సువిశాలమైన ప్రాంతంలోనే రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేస్తారని వినిపిస్తోంది.

# బీసీలపై స్పెషల్ ఫోకస్

**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం బీసీలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. గత వైసీపీ ప్రభుత్వం బీసీలకు కులాలవారీగా కార్పొరేషన్లు పెట్టి ఆకట్టుకుంది. ఆ కార్పొరేషన్ల వల్ల అట్టడుగు వర్గాలకు లాభం జరిగిందా, కేవలం చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కార్పొరేషన్ మెంబర్లు లబ్ధిపొందారా అనే విషయం పక్కనపెడితే తాజాగా కూటమి ప్రభుత్వం బీసీలకు నిజమైన ప్రోత్సాహం అందిస్తామంటూ ముందుకొస్తోంది. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా మరో అడుగు ముందుకేస్తామంటోంది. ఈమేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామంటోంది ప్రభుత్వం. దీనికోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సంబంధించిన ఫైల్ పై ఈరోజు మంత్రి వర్గ సమావేశంలో చర్చిస్తారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేయడానికి ఇది సన్నాహక కార్యక్రమంగా తెలుస్తోంది. టీడీపీ ప్రభుత్వంలో అమలైన ఎన్టీఆర్ విదేశీవిద్య, విద్యోన్నతి పథకాలను పునరుద్ధరించాలని కూడా సీఎం చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు లబ్ధిదారులుగా ఉన్న పథకాల నిబంధనల్లో మార్పులు చేయాలని, ఎక్కువ మందికి లబ్ధి కలిగేలా నిబంధనలు సవరించాలని ఆయన చెప్పారు. 26 జిల్లాలకు సంబంధించి ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మాణాలు చేపట్టాలని, దానికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని కూడా సీఎం సూచించారు. ఇక బీసీ స్టడీసర్కిళ్లు నిధులు లేక కార్యకలాపాలు స్తంభించాయని, వాటికోసం వెంటనే రూ.10 కోట్లు విడుదల చేయాలని చెప్పారు. సచివాలయంలో బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమశాఖల సమావేశంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు చంద్రబాబు. బీసీ రిజర్వేషన్ ఫైల్ సహా ఇతర కీలక అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఏపీలో 139 బీసీ ఉపకులాల వారికి లబ్ధి చేకూర్చేలా కార్పొరేషన్లను పునర్ వ్యవస్థీకరించడానికి కూడా కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. 56 బీసీ కార్పొరేషన్లను పునర్ వ్యవస్థీకరించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కులాలు, ఉప కులాల వారీకా కార్పొరేషన్ల పునర్ వ్యవస్థీకరణ ఉండాలన్నారు. బీసీల అభ్యున్నతికి కేంద్రం కూడా పలు పథకాలు అమలు చేస్తోంది. ప్రతి ఏడాదీ రూ.100కోట్ల మేర రాయితీ రుణాలు అందిస్తుంది. దీనికి రాష్ట్ర ప్రబుత్వం రూ.38 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ గా విడుదల చేయాల్సి ఉంటుంది. ఆ నిధుల్ని తక్షణం విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఇక గత ప్రభుత్వం వదిలి పెట్టిన బకాయిల విషయంలో కూడా త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. గురుకుల విద్యార్థులకు రూ.110 కోట్ల మేర డైట్ ఛార్జీలు, రూ.20.52 కోట్ల మేర కాస్మొటిక్ ఛార్జీలను గత ప్రభుత్వం బకాయి పెట్టిందని, వాటిని తమ ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు చంద్రబాబు. ఇక బీసీ హాస్టల్స్ మరమ్మతులు, విద్యాసామగ్రి ఖర్చులు, స్కాలర్ షిప్ లకు సంబంధించి రాష్ట్ర వాటాను కూడా వెంటనే విడుదల చేస్తామన్నారు. బీసీ భవన్, బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు గతంలో తాము ప్రారంభించామని, ఆగిపోయిన చోట్ల తిరిగి నిర్మాణాలు ప్రారంభించాలని, వాటికి అవసరమయ్యే నిధుల్ని వెంటనే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు.

## అసలు విషయం చెప్పిన
# నటుడు ఎన్టీఆర్




ఎన్టీఆర్ నటించిన తాజా చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకుడు. సెప్టెంబర్ 27న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో ఇటీవల జరిగిన ఓ ప్రెస్‌మీట్‌లో తన చిత్రానికి సంబంధించిన పలు విశేషాలను తారక్ పంచుకున్నారు. సినిమా విడుదల దగ్గరవుతున్న తరుణంలో టెన్షన్‌గా ఉందన్నారు. సినిమాపై నమ్మకంగా ఉన్నానని.. టీమ్ అంతా ఎంతో కష్టపడి వర్క్ చేశామని తెలిపారు. అనిరుధ్ మ్యూజిక్‌ను మెచ్చుకుంటూ.. తన సంగీతంతో అనిరుధ్ అదరగొడుతున్నారు. ప్రస్తుతం ఆయన శకం నడుస్తోంది. విజయం అందుకున్న కొంతకాలానికి వివిధ కారణాల వల్ల చాలామంది విఫలం అవుతారు. కానీ అనిరుధ్ అలా కాదు. ఒక సినిమాకు సంగీతం ఎంత అవసరమో అతనికి బాగా తెలుసు. అతను అద్భుతమైన వ్యక్తి. అనుకున్నవిధంగా రిజల్ట్ వచ్చేవరకూ కష్టపడుతూనే ఉంటాడు. జైలర్, విక్రమ్, మాస్టర్ చిత్రాలకు ఆయన అద్భుతమైన మ్యూజిక్ అందించాడు. ఏఆర్ రెహమాన్ స్థాయికి అనిరుధ్ వెళ్తాడు. అంతర్జాతీయ చిత్రాలకూ కంపోజ్ చేస్తాడని ఎన్టీఆర్ అన్నారు. 'ఆర్ఆర్ఆర్' మాదిరిగా, దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరువయ్యే టైటిల్ పెట్టాలనుకున్నామని.. ఆ విధంగా 'దేవర' ఫైనల్ చేశామని చెప్పారు. 'దేవర' అంటే దేవుడు అని అర్థం అన్నారు. హీరోయిన్‌గా జాన్వీకపూర్ ను తొలుత అనుకోలేదన్నారు. కథ రాస్తున్నప్పుడు కథానాయికగా ఎవరిని ఎంచుకోవాలనే విషయంలో మాకు ఎలాంటి ఆలోచన లేదు. అలాంటి సమయంలో కరణ్ జోహార్ ఒకసారి కాల్ చేసి.. 'జాన్వీ మంచి నటి. ఆమెను మన సినిమాలో తీసుకుంటే బాగుంటుందని చెప్పారు. ఆ తర్వాత కూడా మేము ఆమెను తీసుకోవాలని అనుకోలేదు. కానీ, జాన్వీకపూర్ ఇందులో భాగం కావాలని బలంగా కోరుకున్నారు. స్క్రిప్ట్ రైటింగ్ పూర్తయ్యే సమయానికి ఆమె టీమ్‌లోకి వచ్చారు. యాక్టింగ్, భాష విషయంలో జాన్వీ తొలుత ఎంతో కంగారుపడ్డారు. కానీ, చక్కగా యాక్ట్ చేశారు. ఆమె యాక్టింగ్‌తో షాక్‌కు గురి చేశారని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. 'దేవర' రెండు భాగాల్లో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినీప్రియులను ఆకట్టుకున్నాయి. సినిమాపై అంచనాలు పెంచేశాయి.

## ఉమెన్స్ ప్రొటెక్షన్
# సెల్‌ని సిద్ధం చేయాలి

### – మాను కోరుతూ మంచు పోస్ట్



ఇచ్చిన మాట ప్రకారం ఉమెన్స్ ప్రొటెక్షన్ సెల్‌ని వెంటనే సిద్ధం చేయాలని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌ను కోరుతున్నానంటూ మంచు మనోజ్ పోస్ట్ చేశారు. దానికంటూ ప్రత్యేకంగా సోషల్‌మీడియా ఖాతాలు ఏర్పాటు చేయండి. మన పరిశ్రమలోని మహిళలకు గళంగా నిలవండి. తాము ఒంటరిగా లేమని.. తమ బాధను వింటామనే విషయాన్ని ప్రతి మహిళకు తెలియజేయండి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలబడిన మన పరిశ్రమ పెద్దలు, సహోద్యోగులకు నా మద్దతు తెలియజేస్తున్నా. న్యాయం, గౌరవం అనేది మాటల్లో మాత్రమే కాకుండా చేతల్లోనూ చూపించే విధమైన సమాజాన్ని నిర్మిద్దాం. కుమార్తె, సోదరి, తల్లి.. ఇలా ప్రతి మహిళ కోసం ఈ పోరాటం. వారికి అన్యాయం జరగకుండా చూద్దాం' అని మనోజ్ కోరారు డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. దీనిని ఉద్దేశించి తాజాగా నటుడు మంచు మనోజ్ ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ పెట్టారు. 'జానీ మాస్టర్.. కెరీర్ పరంగా ఈ స్థాయికి వచ్చేందుకు మీరు ఎంతలా శ్రమించారో అందరికీ తెలుసు. కానీ, ఈరోజు మీపై ఇలాంటి తీవ్ర ఆరోపణలు రావడం చూస్తుంటే నా హృదయం ముక్కలవుతోంది. నిజం ఎప్పటికైనా బయటపడుతుంది. ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనేది చట్టం నిర్ణయిస్తుంది. ఒక మహిళ తన స్వరాన్ని వినిపించినప్పుడు పారిపోవడం అనేది సమాజానికి, రానున్న తరాలకు ఒక ప్రమాదకరమైన సందేశాన్ని ఇస్తుంది. ఈ కేసు విషయంలో త్వరితగతిన స్పందించి చర్యలు తీసుకున్న హైదరాబాద్ సిటీ పోలీస్, బెంగళూరు నగర పోలీస్‌లకు నా అభినందనలు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఇది తెలియజేస్తుంది. జానీ మాస్టర్.. నిజాన్ని ఎదుర్కొండి. మీరు ఏ తప్పు చేయకపోతే పోరాటం చేయండి. మీరు దోషి అయితే.. దానిని అంగీకరించండని హితవు పలికారు.

## జానీకో న్యాయం..
# జగదీశ్‌కో న్యాయమా?

### – బన్నీ తీరుపై నెటిజన్ల కామెంట్స్



మాలీవుడ్‌లో జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ నెలరోజులుగా హాట్ టాపిక్‌గా మారింది. దీంతో పని వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న మహిళలు ధైర్యంగా తమ సమస్యలను బయటపెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే చాలామంది మలయాళ నటుల పేర్లు బయటకు వచ్చాయి. ఇదిలా ఉండగా టాలీవుడ్‌లో జానీ మాస్టర్ ఇష్యూ మరింత హాట్ టాపిక్‌గా మారింది. ఎక్కడ చూసినా ఇదే చర్చ. బాధితురాలికి న్యాయం జరగాలన్నదే అందరి ఆకాంక్ష. తనను లైంగికంగా వేధించాడంటూ అసిస్టెంట్ డాన్సర్ పోలీసులకు, ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే! దీనిపై అటు పోలీసులు, ఇటు ఫిల్మ్ ఛాంబర్‌లో ఉన్న విమెన్ ప్రొటెక్టివ్ సెల్ విచారణ కొనసాగిస్తున్నాయి. ఆమెకు అండగా ఉంటామని నటుడు అల్లు అర్జున్ అన్నాడు. పుష్ప 2' షూటింగ్ జరుగుతున్న సమయంలో జగదీష్ అరెస్ట్ అయ్యాడు. ఓ అమ్మాయి ఆత్మహత్య కేసులో తనకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సంబంధం ఉందని ఆ అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్‌లను ఆశ్రయించడం తో జగదీష్‌ని అరెస్ట్ చేశారు. అయితే ఆ తరవాత బెయిల్ పై బయటకు వచ్చి, పుష్ప 2 షూటింగ్‌లో పాల్గొన్నాడు. అప్పట్లో జగదీష్ జైల్‌లో ఉంటే పుష్ప 2 షూటింగ్ ఆగిపోయే పరిస్థితి వచ్చింది. ఆ పాత్రలో మరో ఆర్టిస్ట్‌లు రీప్లేస్ చేయలేదు. అందుకోసం నిర్మాతలు ఎంతో కష్టపడి జగదీష్‌ని బయటకు తీసుకొచ్చారని టాక్. జగదీశ్ వల్ల నష్టపోయిన వారిక ఇమాత్రం బన్నీ ఊరడింపు దక్కలేదు. జగదీష్ విషయంలోనూ బన్నీ కాస్త ఆలోచన చేసిన ఉంటే ఇలాంటి విమర్శలు రాకుండా ఉండేవంటూ కామెంట్ చేస్తున్నారు. సమస్య వచ్చిన క్షణంలో ఏదో మంచి చేసేసినట్లు కాస్త ఎలివేషన్ ఇస్తే.. ఇలాంటి పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందని బన్నీకి నెటిజన్లు హితవు పలుకుతున్నారు.

## బయటకు వచ్చిన
## స్వయంభు వర్కింగ్ స్టిల్



టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ సిద్దార్థ నటిస్తోన్న తాజా చిత్రం స్వయంభు. నిఖిల్ తొలి పాన్ ఇండియా సినిమాగా వస్తోన్న 20లో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కేజీఎఫ్ చిత్రానికి అదిరిపోయే బీజీఎం అందించిన రవిబస్రూర్ స్వయంభు చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అని తెలిసిందే. కాగా చాలా రోజుల తర్వాత స్వయంభు అప్‌డేట్ స్టిల్ రూపంలో బయటకు వచ్చింది. ప్రస్తుతం స్వయంభు మ్యూజిక్ సెషన్స్ కొనసాగుతున్నాయి. రవి బస్రూర్ పాటల రికార్డింగ్ సెషన్‌లో ఉన్నాడు. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి, డైరెక్టర్ భరత్ కృష్ణమాచారి, రవి బస్రూర్ కలిసి ఉన్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే కార్తికేయ ప్రాంఛైజీతో నార్త్‌లో మంచి ఫేం సంపాదించిన నిఖిల్‌కు రవిబస్రూర్ బాణీలు మరింత ఇమేజ్‌ను తెచ్చిపెట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నట్టు ఇప్పటివరు విడుదల చేసిన పోస్టర్లు చెబుతున్నాయి.

## మ్యాడ్‌లో లడ్డూగాని..
# సాంగ్ విడుదల




సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ లీడ్ రోల్స్‌లో కాంబోలో తెరకెక్కిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్ . కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ మూవీకి సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ వస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్‌లో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ చొక్కా, లుంగీలో స్టైలిష్‌గా కనిపిస్తూ.బాయ్స్ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో తిరిగొస్తున్నట్టు చెబుతున్నారు.తాజాగా లడ్డూగాని పెళ్లి సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. సినిమాలో యూత్‌ను ఇంప్రెస్ చేసే డబుల్ డోస్ వినోదం ఉండబోతున్నట్టు తాజా సాంగ్ ప్రోమోతో చెప్పకనే చెబుతున్నాడు డైరెక్టర్. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, మంగ్లీ పాడారు. మ్యాడ్‌లో శ్రీగౌరి ప్రియా రెడ్డి, అనంతికా సనిల్‌కుమార్, గోపికా ఉద్యన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారని తెలిసిందే. మరి సీక్వెల్‌లో సందడి చేసే భామలు ఎవరనేది తెలియాల్సి ఉంది. సీక్వెల్ ప్రాజెక్ట్‌ను నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై హారికా సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.

## నవంబర్ 14కు లాక్ చేసిన కంగువా




తమిళ హీరో సూర్య కీలక పాత్ర పోషిస్తున్న చిత్రం 'కంగువా'శివ దర్శకుడు. స్టూడియోగ్రీన్ పతాకంపై కె.ఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ట్రైలర్ విశేషంగా ఆకట్టుకుంది. అక్టోబర్ 10న విడుదల కావాల్సిన ఈ చిత్రం కొన్ని కారణాల వల్ల వాయిదా పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం కొత్త రిలీజ్ డేట్‌ను చిత్రబృందం గురువారం ఉదయం ప్రకటించింది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపింది. దీంతో సినీ ప్రియులు, సూర్య అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సూర్య మూడు భిన్నమైన లుక్స్‌లో కనిపిస్తారు. దిశాపటానీ కథానాయిక. బాబీ దేవోల్ ప్రతినాయక ఛాయలున్న పాత్రలో కనిపిస్తారు. ఓ కొత్త కాన్సెప్ట్‌తో పది భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. అంతర్జాతీయ భాషల్లోనూ విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

అయితే అక్టోబర్ 10న ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ భావించారు. అయితే అదే రోజున రజనీకాంత్ నటించిన 'వేట్టయాన్' రిలీజ్ ఉండటంతో తమ చిత్రాన్ని వాయిదా వేస్తున్నామని ఇటీవల ఓ కార్యక్రమంలో సూర్య పరోక్షంగా తెలిపారు.'తమిళ చిత్ర పరిశ్రమ నుంచి ఒక ప్రత్యేకమైన చిత్రాన్ని ప్రేక్షకులకు అందించేందుకు దాదాపు రెండున్నరేళ్ల పాటు సుమారు 1000 మందికి పైగా 'కంగువా' కోసం కష్టపడ్డాం. దర్శకుడుతోపాటు యూనిట్‌లోని ప్రతి ఒక్కరూ క్లిష్టమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని పనిచేశాం. కష్టపడి పని చేస్తే దాని ఫలితం ఎక్కడికీ పోదని నేను గట్టిగా నమ్ముతా. మా సినిమా ఎప్పుడు విడుదలైనా మీరు తప్పకుండా అభిమానం, ప్రేమ చూపిస్తారనే నమ్మకం ఉంది. అక్టోబర్ 10న రజనీకాంత్ నటించిన 'వే÷–టట్టైయాన్' రిలీజ్ అవుతుంది. ఆయన సీనియర్ ఆర్టిస్ట్. నేను పుట్టే సమయానికే ఆయన యాక్టింగ్‌లోకి వచ్చారు. కాబట్టి ఆయన చిత్రమే ముందు వస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం' అని ఇటీవల చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో సూర్య తెలిపారు.


# మెరీడియన్ హెటల్‌కు షోకాజ్ నోటీసులు

- పదిహేను రోజులలో మెరిడియన్ హెూటల్ యాజమాన్యం స్వచ్ఛందంగా కూల్చుకోవాలి
- షోకాజ్ ఆర్డర్ జారీ చేసిన సర్కిల్ 17 డిప్యూటీ కమీషనర్ రజినికాంత్ రెడ్డి


ప్రజాప్రశ్న

కమీషనర్ ఆమ్రపాలి పేరుతో

కలెక్షన్ దందా.?


Rejoinder submitted in response to the Adverse News published in daily News Paper "Prajaprashna" on 19.09.2024 under the cap "COMMISSIONER AMRAPALI PERUTHO COLLECTION DHAND

It is to submit that News item printed in the daily news paper "Prajaprashna" the contents mentioned thereon with regard to the unauthorized construction Meridian Hotel, Punjagutta "X" road, Hyderabad encouraged by the Assistant Planner, Circle No. 17, Khairatabad Circle, KZ, GHMC.

In this regard, after assuming the incharge of Assistant City Planner, Circle No. Khairatabad Circle before two and half months, during routine inspection, noticed Owner / Occupier has unauthorized making the construction of Ground + 3 Upper floors without maintaining proper setbacks in premises bearing H. No. 6-3-698, Meridian Hotel, main road, Panjagutta, Hyderabad.

Further, it is to submit that immediately after notifying the above unauthorized construction in following due procedure of law, issued a Show Cause Notice Dt. 30.08.2024 over the Owner / Occupier of the reference cited premises with a direction to show cause by a statement in writing or by an authorized agent on why the above unauthorized construction of Ground + 3 Upper floors without maintaining proper setbacks shall not be demolished, within (7) days of the receipt of the notice. But, the Owner / Occupier even after lapse of above stipulated time neither submitted any explanation nor complied with the office notice and further proceeded with unauthorized construction duly laying 4th floor slab. However, re-inspected the said site and stopped the unauthorized construction work.

Therefore, a Speaking Order Dt. 19.09.2024 with a direction to voluntarily remove above unauthorized construction of Ground + 4 Upper floors in H. No. 6-3-698, Meridian Hotel, main road, Panjagutta, Hyderabad within (15) days from the date of receipt of this notice was also issued, failing which necessary action will be initiated following due process of law in co-ordination with Special Task Force / Nodal Officer, Khairatabad Zone, GHMC.

In view of the above, the above factual report is submitted for kind perusal please.

DEPUTY COMMISSIONER,
KHAIRATABAD CIRCLE NO. 17,
KHAIRATABAD ZONE, GHMC




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** కమీషనర్ ఆమ్రపాలి పేరుతో కలెక్షన్ దందా అంటూ "ప్రజా ప్రశ్న" దిన పత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి జిహెచ్ఎంసి ఖైరతాబాద్ జోన్ పరిధిలోని సర్కిల్ 17 ఖైరతాబాద్ డిప్యూటీ కమీషనర్ రజనీకాంత్ రెడ్డి స్పందించారు. గురువారం మెరిడియన్ హెూటల్ వద్దకు వెళ్ళి ఈ భవనం పూర్తిగా పరిశీలించారు. ఈ నిర్మాణం అక్రమంగా నిర్మిస్తున్నారని నిర్ధారించారు. గతంలో కూడా ఆగస్టు 30 వ తేదీన షోకాజ్ నోటీస్ జారీ చేయటం జరిగిందని ఏడు రోజులలో వివరణ ఇవ్వక పోతే డెమాలిషన్ చేస్తామని హెచ్చరించినా మెరిడియన్ హెూటల్ యాజమాన్యం నుండి ఎటువంటి స్పందన రాలేదు. గురువారం పరిశీలిస్తే నాలుగవ అంతస్తు వరకు నిర్మాణం జరుగుతుండటంతో నిలిపి వేయించి స్వచ్ఛందంగా పదిహేను రోజులలో యాజమాన్యం కూల్చివేయాలని స్పీకింగ్ ఆర్డర్ జారీచేశామని "ప్రజా ప్రశ్న" పత్రికకు డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి తెలిపారు. తమ ఆదేశాలు పాటించక పోతే తామె అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేస్తామని ఆయన తెలిపారు.


# అభివృద్ధికి ఆమడ దూరంలో అరుంధతి వాడ

- మండలం నడిబొడ్డునున్నా - వసతులు సున్నా
- తప్పని అరుంధతి వాసుల కష్టాలు
- పట్టించుకునేవారేరీ .?
- పట్టించుకోని పాలకులు అధికారులు
- రోడ్లు వసతులు కల్పించాలని

కాలనీ వాసులు వేడుకోలు



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** పేరు గొప్ప ఊరు దిబ్బ అంటే ఇదే మరి. అన్ని వున్న. అల్లుని నోట్లో శని. అన్నట్టుగా ఉంది అరుంధతి కాలనీ పరిస్థితి .తరాలు మారిన తలరాతలు మారని దళిత వాడలు నేటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77ఏళ్లు గడిచినా దళిత వాడ పల్లెల్లో దళితులకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్య ఫలాలు అందని ద్రాక్షగానే ఉన్నాయి. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది రాజకీయ నాయకులు, అధికారులు మారినా దళితుల జీవితాల్లో మాత్రం వెలుగురేఖ నిండలేదు. నాటికీ నేటికీ దళితుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగానే ఉంది. దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వాలు ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో మాత్రం అభివృద్ధి శూన్యం. దళిత వాడలు అభివృద్ధికి ఆమడ దూరం లో ఉన్నాయి. ప్రజా ప్రతినిధులు ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే కన్పిస్తుంటారని ఓజిలి మండల కేంద్రము లోని దళితవాడ వాసులు ఆరోపిస్తున్నారు.అభివృద్ధికి నోచుకోలేదు. ఏళ్ల తరబడి నివసిస్తున్న ఈ దళితవాడలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎంతమంది ప్రజాప్రతినిధులు మారిని తమ తలరాతులు మారడం లేదని వాపోతున్నారు. సర్పంచులు మారినప్పటికీ గ్రామాభివృద్ధి మాత్రం జరగడంలేదని చెబుతున్నారు. గ్రామాల్లో కనీసం సౌకర్యాలు ఉన్నాయా, నీటి సౌకర్యం, రోడ్డు, కరెంటు ఇటువంటి కనీస అవసరాలు కూడా ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరల ఎన్నికలు వస్తే తప్ప కన్పించరు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు కావస్తున్నప్పటికీ ఓజిలి అరుంధతి వాడ కాలనీ నేటికీ అభివృద్ధికి నోచుకోలేదంటే పాలకుల పనితీరు ఏ విధంగా ఉందో వీటిని చూస్తే అర్ధం చేసుకో వచ్చు. ప్రసంగాలకే పాలకులు పరిమితమవుతున్నారే తప్ప ఆచరణలో ఎక్కడా కానరావడం లేదు. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే



అన్నట్టు ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయి. ఈ కారణంగా ఓజిలి అరుంధతి వాడ కాలనీ వాసులకు అవస్థలు తప్పడం లేదు. ఓజిలి మండల కేంద్రము లోని అరుంధతి వాడ కాలనీ కోన్ని సంవత్సరాలుగా అభివృద్ధి కి ఆమాట దూరంలో ఉన్నది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఓజిలి పంచాయతీ పరిధిలోని అరుంధతి వాడ కాలనీఅభివృద్ధికి నోచుకోలేదు. రోడ్డు లేక 30 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వాలు, పాలకులు మారినా ఈ అరుంధతి వాడ కాలనీ స్థితిగతి మారడం లేదు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం బాగుండాలి. కానీ నేటికి మారుమూల గ్రామంలో రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది. వర్షాకాలం వస్తే ఈ కాలనీకి వెళ్లాలంటే రోడ్డే ఉండదు. ఉన్న మట్టి రోడ్డు వర్షానికి వరదల్లో మట్టి కొట్టుకు పోతుంది.ఎటు వెళ్లాలో తెలియక కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అరుంధతి వాడ కాలనీని పాలకులు గాని, ఇటు అధికారులు గానీ,పట్టించుకోవడం లేదని అరుంధతి వాడ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తంచేశారు.వర్షకాలం వస్తే కట్టపైనా రోడ్డు దారులు బురమయంగా మారి గుంతలు పడి ప్రయాణం చేయడానికి నరకయాతన పడాల్సి వస్తుందని అరుంధతి వాడ కాలనీ ప్రజలు వాపోతున్నారు. బురద రోడ్డుపై కాలి నడక కూడా సాగడం లేదు వాహనాలు దెబ్బతినడం, గుంతల్లో ఇరుక్కుపోవడం, అత్యవసర అనారోగ్య సమయాల్లో హాస్పిటల్ కు సైతం వేళ్ళలేని దుస్థితి నెలకొంటుందని కాలనీవాసులు వాపోతున్నారు . దీంతో ఏకంగా తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కావాలంటూ గ్రామస్తులు అధికారులను పాలకులకు విన్నవించుకున్న ఈ కాల నిన్ను పట్టించుకున్న పాపాన పోలేదు అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## -పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు..

సరైన రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ఏండ్లుగా ఓజిలి అరుంధతి వాడ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. రోడ్లు బాగా లేకపోవడంతో కాలనీ రావాలంటే వృద్ధులు, పిల్లలు, వికలాంగులు నరకయాతన పడుతున్నారు. వర్షాలు ఉన్న సమయంలో అత్యవసర సమయాల్లో ఈ రోడ్లపై వెళ్ళాలంటే నరకం చూస్తున్నామని కాలనీవాసులు వాపోతున్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## - పత్తాలేని అభివృద్ధి

ఓజిలి మండలం కేంద్రంలోని కూత వేట దూరంలో అరుంధతి వాడకాలనీలో సీసీ రోడ్లు లేవు.సైడ్ కాలువలు లేవు, వీధిలైట్లు వెలగవుదీంతో వర్షాకాలంవచ్చిందంటేఇండ్లలోకి వర్షపు నీరు చేరుతుండటంతోకాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. చినుకు పడితే చిత్తడిగా మారే మట్టి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో గ్రామాలకు చేరుకోవాలంటే నరకం అను భవిస్తున్నామనికాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయాల్లో భయం గుప్పిట్లో గడుపుతున్నామనికాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు గ్రామ పంచాయతీలకు కేటాయించే నిధుల్లో సగం నిధులు కాలనీ అభివృద్ధికి కేటాయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ

- దరఖాస్తుల ముహూర్తం ఫిక్స్
- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ వాసులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీకి రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు షురూ చేసింది. కాగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణకు సీఎం రేవంత్ రెడ్డి ముహూర్తం ఫిక్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం (సెప్టెంబర్ 19న) రోజున జరిగిన సమావేశంలో కొత్త రేషన్ కార్డు దరాఖస్తుల అంశంపై చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు చేశారు. అయితే కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన విధివిధానాలపై సబ్ కమిటీతో పాటు అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన కుటుంబాలకు డిజిటల్ రేషన్ కార్డులను జారీ చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దరఖాస్తుల్ని అక్టోబర్ మొదటి వారంలో ఆహ్వానించి నెల చివరి వరకు అర్హుల జాబితాను ఫైనల్ చేసి కార్డుల్ని లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అయితే ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. మరోసారి సమీక్షించి విధివిధానాలు ఫైనల్ చేయటంతో పాటు ఎప్పటివరకు జారీ చేయాలన్నది నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది.

## రేషన్ కార్డు అర్హతలు అవేనా.?

ఇదిలా ఉంటే రేషన్ కార్డు అర్హతలపై ప్రభుత్వం ఇప్పటికే సూచనప్రాయం ప్రకటించిన విషయం తెలిసిందే. పల్లెల్లో ఉన్నవారికి 1.5 లక్షలు, పట్టణాల్లో నివాసముండే వారికి 2 లక్షల కుటుంబ వార్షికాదాయ పరిమితితో పాటు ఏడున్నర ఎకరాల మెట్ట, మూడున్నర ఎకరాల తడి భూమి ఉన్న వారికే రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు నిబంధనలను ప్రభుత్వం సూచనప్రాయంగా ప్రకటించింది. అయితే ఏపీ, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో రేషన్ కార్డు దారుల ఆదాయ పరిమితులు పరిశీలించామని తెలిపిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. తెలంగాణలో ఆ పరిమితిని ఇంకా పెంచాలా లేదా మరింత తగ్గించాలా లేక ప్రస్తుత నిబంధనలే కొనసాగించాలా అన్న అంశాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాగా అర్హతల విషయంపై తెలంగాణ వాసుల్లో ఉత్కంఠ



నెలకొంది. మరోవైపు రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉండాల్సిన అర్హతల గురించి తమ తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సహా వివిధ స్థాయిల్లో ఉన్న ప్రజాప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ లేఖలు రాసింది. అంతేకాకుండా ఎన్సీ సక్సేనా కమిటీ సిఫారసు చేసిన నిబంధనలను కూడా పరిగణనలోకి తీసుకుని రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే.

# మహాలయ పక్షంలో విధిగా పితృ కర్మలు చేయాలి

(మహాలయ పక్షం విశిష్టత)



ప్రతి ఒక్క వ్యక్తి దేవుళ్లను ఎలా ఆరాధిస్తారో తమ పూర్వీకులను కూడా అదే విధంగా ఆరాధించాలి. పితృ దేవతలు అంటే మన కుటుంబంలో మరణించిన పెద్దలు. ప్రతి సంవత్సరం వీరికి పితృ పక్షాల కాలంలో తర్పణాలు, శ్రాద్ధ కర్మలు, పిండ ప్రధానాలు, దాన ధర్మాలు చేయడంతో వారి ఆత్మలు సంతృప్తి చేందడమే కాక శుభ ఫలితాలు గోచరిస్తాయనేది ప్రగాడ విశ్వాసం. సాధారణంగా ప్రతి ఒక్కరు పితృ దేవతల కోసం ప్రతి అమావాస్య, పౌర్ణమి తిథులలో తర్పణాలు వదలాలి. లేదా మహాలయ పక్షంలో మహాలయ అమావాస్య రోజున వారికి తర్పణం వదిలితే సంవత్సరమంతా పితృ దేవతలకు తర్పణాలు వదిలిన ఫలితాలొస్తాయని మన ఇతిహసాలు చెబుతున్నాయి. భాద్రపద మాస బహుళ పాడ్యమితో మహలయ పక్షాలు ప్రారంభమై భాద్రపద మాస అమావాస్యతో ముగియనున్నాయి. ఈ కారణంతోనే భాద్రపధ మాసంలో వచ్చే అమావాస్యను మహాలయ అమావాస్య అంటారు. ఈ మహాలయ పక్షంలో రెండు చేతులను జోడించి పితృ దేవతలను స్మరించుకోవడంతో కుటుంబంలో ఆరోగ్యం, శ్రేయస్సు పెరుగుతాయని పురాణాల్లో పేర్కొనబడింది. మహాలయ పక్షంలో పితృ దేవతలకు పిండ ప్రధానాలు, తర్పణాలు, శ్రాద్ధ కర్మలు నిర్వహించేందుకు అత్యంత పవిత్రమైన సమయంగా పరిగణిస్తారు.ఈ పక్షం రోజుల్లో శాస్త్రోక్తంగా నిర్వహించే తర్పణాల వల్ల పితృ దేవతల ఆకలి తీరుతుందని ప్రగాడ విశ్వాసం. ఎవరైతే తమ కుటుంబంలో పెద్దలను కోల్పోయి ఉంటారో వారంతా శ్రాద్ధ విధులను విధిగా ఆచరించాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు లేనివారు మహాలయ పక్షంలో తప్పని సరిగా పితృకర్మలు చేయాలి. ఈ 15 రోజుల్లో చేయలేని వారు కనీసం పితృ అమావాస్య రోజైనా తర్పణం వదలి వారికి భక్తి శ్రద్ధలతో నైవేధ్యాన్ని సమర్పించి వారి ఆకలి తీర్చడమే మహాలయ పక్షం ముఖ్య ఉద్దేశంగా ప్రతీతి. మహాభారతంలో కర్ణుడి గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. కర్ణుడిని గొప్ప దాన గుణం కలవాడిగా భావిస్తారు. ఆయనకు మరణం తర్వాత స్వర్గలోక ప్రాప్తి లభిస్తుంది. అయితే తను స్వర్గలోకానికి వెళ్తున్న సమయంలో ఆకలి వేసింది. అప్పుడు ఓ పండ్ల చెట్టు కనిపించగా దానికి ఉన్న పండ్లను కోసి తినే సమయంలో పండ్లన్ని బంగారంగా మారిపోయాయి. ఇక చేసేదేమీ లేక దగ్గర్లోని సెలయేరు దగ్గరకు వెళ్లి దప్పిక తీర్చుకుందామని వెళ్లగా సెలయేరులోని నీరు కూడా బంగారంగా మారిపోగా కర్ణునిలో తను ఏదో తప్పు చేశాననే భావన కలిగి తాను ఏం తప్పు చేశానో అని బాధపడుతున్న సమయంలో తన శరీరవాణి ఇలా పలికింది. నీ చేతికి ఎముక లేకుండా ధానధర్మాలు చేశావు. ఆ ధానాలన్నీ బంగారం, వెండి, డబ్బు రూపంలో చేసినవే కాని ఒక్కరికి కూడా అన్నం పెట్టి ఆకలి తీర్చలేక పోయావు. అందుకే నీకు ఈ దుస్థితి అంటు వివరించింది. దీంతో కర్ణుడు తన తండ్రి అయిన సూర్యుడి దగ్గరకు వెళ్లి తనను భూలోకానికి పంపించాలని వేడుకొన్నాడు. దీంతో సూర్యుడి వినతి మేరకు దేవేంద్రుడు కర్ణుడిని భూలోకానికి వెళ్లేందుకు అవకాశం ఇచ్చాడు. ఆ వెంటనే భూమి మీదకు వచ్చిన కర్ణుడు ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేసి, పితృ, మాతృ దేవతలకు తర్పణాలు వదిలాడు. తను భూలోకానికి వచ్చిన రోజున భాద్రపద బహుళ పాడ్యమి. అనంతరం తిరిగి భాద్రపద అమావాస్య రోజున తిరిగి స్వర్గానికి చేరుకున్నాడు. కర్ణుడు ఇలా భూమి మీదకు వచ్చి తిరిగి వెళ్లిన పక్షం రోజులనే మహాలయ పక్షంగా పిలుస్తారు. ఈ పక్షంలో చివరి రోజున మహాలయ అమావాస్యగా పరిగణిస్తారు.

**- రవికుమార్ సంతోజు**
**- బడంగ్ పేట్**

# భద్రాచల ప్రధాన అర్చకుడిపై సస్పెన్షన్

**ఖమ్మం :** భద్రాచలం ఆలయ ప్రధానార్చకుడిపై సస్పెన్షన్ వేటు పడింది. వరకట్నంతో పాటు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న కోడలి ఫిర్యాదుతో? ప్రధానార్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులు, అతని దత్తత కుమారుడు సీతారాంను ఆలయ ఈవో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీతారామానుజాచార్యులకి కొడుకులు లేకపోవడంతో? సీతారాంను కొన్ని సంవత్సరాల క్రితం దత్తత తీసుకున్నారు. తాడేపల్లిగూడెంకు చెందిన యువతితో 2019లో వివాహం జరిపించారు. వివాహం అయిన కొన్నాళ్ల నుంచి ఆమెకు వరకట్న వేధింపులు స్టార్ట్ అయ్యాయి. దీంతో కోడలు మామ సీతారామానుజాచార్యులు తరుచూ వేధిస్తున్నారంటూ తాడేపల్లిగూడెం పోలీస్‌స్టేషన్‌లో కోడలు ఫిర్యాదు చేసింది. తన శరీరాన్ని అసభ్యంగా తాకేవాడని.. ఇబ్బందులు పెట్టేవాడని తీవ్ర ఆరోపణలు చేసింది. భర్త, అత్తామామలు, ఆడపడుచులు అదనపుకట్నం కోసం..వేధించేవారని ఫిర్యాదులో పేర్కొంది.. రూ.10లక్షలు తీసుకురావాలని, లేకుంటే.. భర్తకు వేరే పెళ్లి చేస్తామని కొట్టి, బెదిరించేవారని బాధితురాలు పేర్కొంది.బాధితురాలి ఫిర్యాదు మేరకు తాడేపల్లిగూడెంలో సీతారామానుజాచార్యులు సహా 8మందిపై కేసు నమోదైంది. పలు సెక్షల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సీతారామానుజాచార్యులు, అతని దత్తత కుమారుడు సీతారాం పరారీలో ఉన్నారని ఇద్దరి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.భద్రాచలం ప్రధానార్చకుడు సీతారామానుజాచార్యులుకి మొదటి నుంచి వివాదాస్పదుడనే పేరుంది. తొమ్మిదేళ్ల క్రితం ఆలయంలో అభరణాలు మాయమై ప్రత్యక్షమైన ఘటనలో శాఖాపరమైన చర్యలు ఎదుర్కొన్నారు. ఇటీవల ఓ ప్రైవేటు సంస్థ నిర్వహించిన ఖగోళ యాత్రలో పాల్గొని దేవాదాయశాఖ, దేవస్థానం మార్గదర్శకాలను ఉల్లంఘించారని తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.

# హుజూర్ నగర్ దవాఖానాలో అమానుషం


**నల్గొండ :** రాష్ట్రంలోని సర్కార్ దవాఖానాల్లో వెత్తు నిర్లక్ష్యానికి ఈ సంఘటన ఓ ఉదాహరణ. నిత్యం ఎన్నో దారుణాలు వెలుగులోకి వస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో అభాగ్యుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారు. ఓ మహిళకు పురిటినొప్పులు రావడంతో కాన్పు కోసమని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది. సర్కారు దవాఖానాలో తనకు పురుడు పోసి బిడ్డను తన చేతుల్లో పెడతారని ఎంతో నమ్మకం పెట్టుకొని వచ్చిన ఆ నిండు గర్భిణీ నరకం చూసింది. సాధారణ ప్రసవం కావాలని సిబ్బంది చేసిన నిర్వాకంతో సదరు మహిళ మానసికంగా, శారీరకంగా ఎంతో వేదన అనుభవించింది. డ్యూటీలో ఉన్న డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో నర్సులు బూతులు తిడుతూ, ఇష్టంవచ్చినట్టు కొట్టినా పుట్టబోయే తన పాపాయి కోసం అన్నీ భరించింది. కానీ చివరికి ఆ తల్లి చేతుల్లోనే బిడ్డ ఊపిరి వదలడం చూసి తట్టుకోలేక గుండెలవిసేలా రోధించింది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఏరియా దవాఖానలో నర్సులు చేసిన అమానవీయ వైద్యం ఓ పసికందు నిండు ప్రాణం తీసింది. వివరాల్లోకెళ్తే..సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఏరియా దవాఖానలో దారుణం జరిగింది. మఠంపల్లి మండలం గుర్రంబోడు తండాకు చెందిన పాసిపాక నాగరాజు భార్య రేణుకకు ఆదివారం పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో హుజూర్‌నగర్ ఏరియా దవాఖానకు కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. ఆ సమయంలో డ్యూటీలో ఉండవల్సిన వైద్యులు అందుబాటులో లేకపోయినా నర్సులు అడ్మిట్ చేసుకున్నారు. రాత్రి వరకూ వైద్యం అందించకపోవడంతో భర్త నాగరాజు సిబ్బందిని ప్రశ్నించాడు. దీంతో ఆగ్రహానికి గురైన నర్సులు రేణుకను బూతులు తిడుతూ నొప్పులు రావాలని.. నిండు గర్భిణిని కాలుతో ఇష్టం వచ్చినట్లు తొక్కారు. సోమవారం తెల్లవారుజామున రేణుకకు సాధారణ ప్రసవం అయ్యింది. బిడ్డ బయటకు వచ్చిన కాసేపటికే శిశువు ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే నాగరాజు శిశువును తీసుకుని అక్కడికి వెళ్లేలోగా పసికందు మృతి చెందాడునాగరాజు సూర్యాపేట డీఎంహెచ్‌వో కోటాచలానికి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో డీఎంహెచ్‌వో హుజూర్‌నగర్ ఏరియా వైద్యశాలకు వచ్చి విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. శిశువు పోస్టుమార్టమ్ రిపోర్ట్ వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్యూటీ డాక్టర్ లేరని నర్సులు అమానవీయంగా ప్రవర్తించారని డీఎంహెచ్‌వోకు చెప్పి రేణుక కన్నీటిపర్యంతమైంది. నిండు గర్భంతో ఉన్న తనను నర్సులు కడుపుపై కాలితో తొక్కారని, తన బిడ్డను చంపారని విలపించింది. డ్యూటీ డాక్టర్‌తో పాటు నర్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని రోదిస్తూ చెప్పింది.

# రెసిడెన్షియల్ పాత భవనం అయ్యింది కమర్షియల్ భవనం

**- అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం**

**- ఏసీపీ గిరిరాజ్ కనుసైగల్లోనే కావలసినన్ని అక్రమ నిర్మాణాలు - టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కాసుల పంట కురిపిస్తున్న కాప్రా సర్కిల్**





**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో ఏసిపి గిరిరాజ్ కనుసైగల్లో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. అక్రమ నిర్మాణాలను కట్టడి చేయవలసిన టౌన్ ప్లానింగ్ ఏసిపి వాటికి సహకరిస్తూ జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. హై టెన్షన్ వీధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఏకమై అక్రమ నిర్మాణదారుల వద్ద నుండి అందిన కాడికి దండుకొని ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఉన్నాయని వివరాలు అడిగితే ఇటు న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్లు, ఎసిపి ఎలాంటి వివరాలు ఇవ్వకుండా దాటవేయడం వెనుక లంచాలే కారణమన్న విమర్శలు లేకపోలేదు. ఏసీపి గిరిరాజ్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహకరిస్తున్నారని అవసరమైతే ఎమ్మెల్యే ఈ అక్రమ నిర్మాణం వెనుక ఉన్నాడంటూ తప్పుడు సమాచారం ఇస్తూ ఎమ్మెల్యే పేరు అడ్డం పెట్టుకుని ఈయన చేసే అక్రమ నిర్మాణాల దందా అంతా ఇంతా కాదు. ఉన్నత అధికారి అయ్యుండి లక్షలలో జీతాలు తీసుకొని ఇలా జిహెచ్ఎంసి ఆదాయానికే గండి పెట్టడం ఆయన విజ్ఞతకే తెలియాలి. తిన్నింటి వాసాలు లెక్కపెట్టే వ్యక్తిత్వం అన్న చంద సంగ ఏసీపీ గిరిరాజ్ అవినీతి లీలలు చాలా ఉన్నాయని ఇవే కాకుండా సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. ఏసీపీ గిరిరాజ్ ఉద్యోగ బాధ్యత కంటే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారని ఉన్నత అధికారుల ప్రోత్సాహంతోనే ఇదంతా జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. కొత్త కమిషనర్ ఆమ్రపాలి వచ్చిన తర్వాత అయినా అవినీతి అధికారుల బరతం పడతారు అనుకుంటే అంత లేకుండా పోయింది. జిహెచ్ఎంసి కమిషనర్ అవినీతి అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇక టౌన్ ప్లానింగ్ ఏసీపీ ల, సెక్షన్ అధికారుల అవినీతి అక్రమాలకు అంతం లేకుండా పోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు. హై టెన్షన్ లైన్ వీధిలో రెసిడెన్షియల్ నిర్మాణాన్ని కమర్షియల్ గా మార్చేసి షట్టర్లు ఏర్పాటు చేయడం వెనుక సిబ్బందికి అధికారులకు భారీ స్థాయిలో నజరానా ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగము అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా మారింది. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్, విజిలెన్స్ విభాగ అధికారులు ఎవరు చర్యలు తీసుకోకుంటే పరిస్థితి ఇలానే ఉంటుందిగా.


# రోడ్డు కబ్జా... పట్టించుకునే అధికారేరి.?


**- పద్మారావు నగర్ పరిధిలో రహదారుల, ఫుట్ పాత్ ల కబ్జాలు**

**- రోడ్డు, ఫుట్ పాత్ లు కబ్జా చేసి అద్దెకి ఇచ్చుకుంటున్న వైనం**

**- నెలనెల మామూళ్లతో సర్దుకుపోతున్న టౌన్ ప్లానింగ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది**

**- ఫుట్ పాత్ కబ్జాలు పట్టించుకోని బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు**





సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) బేగంపేట సర్కిల్ పరిధిలో ఫుట్ పాత్, రోడ్లు కబ్జా చేసి యదేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. వాటిని కొంతమంది స్థానికులు సొమ్ము చేసుకుంటూ వ్యాపారుల దగ్గర నుండి వసూళ్ల పర్వం మొదలుపెట్టారు. అందులో జిహెచ్ఎంసి అధికారుల, సిబ్బంది వాటాలు కూడా ఉన్నాయంటే అతిశయోక్తి లేదు. పద్మారావు నగర్ రహదారిపై రోడ్డు కబ్జా చేసి ఫాస్ట్ ఫుడ్, టీ పాయింట్ నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని పద్మారావు నగర్ రహదారులపై రోడ్లు, ఫుట్ పాత్ లు కబ్జా చేసి యదేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అయిన వాటిని తొలగించడంలో జిహెచ్ఎంసి అధికారులు పూర్తిగా విఫలం చెందారు. రోడే కబ్జా చేసిన తర్వాత కూడా అధికారులు స్పందించడం లేదంటే అసలు అధికారులు డ్యూటీ చేస్తున్నారా.? లేక నిద్రపోతున్నారా.? అని స్థానికులు మండిపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ఎన్ఫోర్స్మెంట్ వాహనం ఫుట్ పాత్ రోడ్ల కబ్జాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటిని తొలగించాలి కానీ కొంతమంది అధికారులు సిబ్బంది లంచాలకు అలవాటు పడి నెల నెల వ్యాపారుల వద్ద నుండి అద్దెలు తీసుకుంటూ రోడ్ల ఫుట్ పాత్ కబ్జా జరిగిన పట్టించుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కబ్జాలపై స్థానిక కార్పొరేటర్ మౌనం వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రజాప్రతినిధి అంటే అవినీతి అక్రమాలపై స్పందించరా అంటూ స్థానికులు మండిపడుతున్నారు. శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు తప్ప మరి ఇతర సమస్యలకు స్థానిక కార్పొరేటర్ స్పందించకపోవడం విడ్డూరాన్ని కలిగిస్తుందని కొంతమంది ఫుట్ పాత్ కబ్జాదారులు ప్రజాప్రతినిధుల పేరు చెప్పుకొని పూర్తిస్థాయిలో కబ్జాలు చేసి పాదాచారులకు వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న పట్టించుకునే నాధుడే లేకపోవడం తో పలు ప్రమాదాల బారిన పడి ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు. సంవత్సరానికి ఎప్పుడో ఒకసారి తూతూ మంత్రంగా రోడ్ల ఫుట్ పాత్ ల ఆక్రమణలు జిహెచ్ఎంసి అధికారులు పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో కూల్చివేతలు చేసిన మరుసటిరోజే యధావిధిగా జరుగుతున్నాయని వాటిని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పర్యవేక్షించక పోవడం సర్వసాధారణంగా మారింది. ఇప్పటికైన నార్త్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ట్రాఫిక్ పోలీసులు స్పందించి ఈ రోడ్డు కబ్జాను, ఫుట్ పాత్ కబ్జాలను పూర్తిగా తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నారు

## మాపై బురద జల్లుతారా?

**- గాంధీ ఆస్పత్రిలో మరణాల సంఖ్యపై రాజకీయం**

**- కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ సెటైరికల్ ట్వీట్**

**- ఇప్పటికైనా మరణాలపై రివ్యూ చేశారా అని నిలదీత**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు. సరైన వైద్యం అందక చిన్న పిల్లలు చనిపోతున్నారని తాము చెబుతుంటే వారిని సరైన మెడికల్ ట్రీట్మెంట్ అందించకుండా తిరిగి తమపైనే ఎదురు దాడి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు ఆస్పత్రులకు తాము మద్దతు పలికామా అని ప్రశ్నిచారు. అనవసరంగా బీఆర్ఎస్ పార్టీపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒకవేళ నిజంగానే ప్రైవేటు వైద్య రంగానికి తాము మద్దతు పలికి ఉంటే.. హైదరాబాద్ చుట్టూ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, వరంగల్ ఆస్పత్రి ఎలా నిర్మిస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. "వైద్యం అందటం లేదు పసి పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నారు మహప్రభో అంటే బురద జల్లుతున్నారు అని మాట్లాడతారా? మీరు ఆరోపించినట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రైవేటుకు కొమ్ముకాయాలనుకుంటే హైదరాబాద్ నగరం చుట్టూ నిర్మాణం అవుతున్న పెద్దాసుపత్రులు, వరంగల్ లో నడుస్తున్న అతి పెద్ద ఆసుపత్రి, బస్తీ దవాఖానాలు, గ్రామాల్లో క్లినిక్ లు ఏర్పాటు చేసే వాళ్లమా?కేసీఆర్ కిట్లు, తల్లి - బిడ్డను ఇంటి దగ్గర దిగబెట్టేలా వాహనాలు, సాదారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవటం, రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్న చోట 33 మెడికల్ కాలేజీల ఏర్పాట్లు జరిగేవా? మాపై ఎదురుదాడి తర్వాత, ముందుగా మీ పాలనలో ఉన్న లోపాలు సరిదిద్దుకోండి. పోయిన ప్రాణాలు తిరిగి రావు ఆ తల్లుల కడుపుకోత తీర్చలేము. ప్రజలు కూడా మన బిడ్డలే అని మానవత్వంతో ఆలోచిస్తే మీ ఆలోచించే ధోరణితో పాటు మీ పాలన తీరు కూడా మారుతుంది. ఇప్పటికైనా మరణాలపై రివ్యూ చేశారా.? నాణ్యమైన వైద్యం అందించేందుకు ఫోకస్ చేశారా, లేదా? మొన్నటి బదిలీల్లో సీనియర్ డాక్టర్లను బదిలీపై పంపారన్న ఆరోపణల్లో వాస్తవం ఉందా, లేదా? ఇది చెప్పండి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# జమిలి ఎన్నికలను స్వాగతించిన బిజెపి

**- నిర్వహణ కోసం కేంద్రం కమిటీ ఏర్పాటు**

**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** జమిలి ఎన్నికలు జరపాలని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామంగా బిజెపి అభివర్ణించింది. దీంతో తరచూ ఎన్నికలు జరపాల్సిన ఆగత్యం రాదన్నారు. దేశ ఖజానాపై ఖర్చు తగ్గుతుందని అన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణ అమలుకోసం కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేయనుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదేళ్ల పాటు ఏదో ఒకచోట పోలింగ్ జరుగుతున్నందున ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం, తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా మారాయన్నారు. కొన్నిసార్లు సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడినట్లు చెప్పారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. అసెంబ్లీలు, పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికలకు ఫుల్‌స్టాప్ పెట్టి.. జమిలి ఎన్నికలు జరపాలని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామం అన్నారు. ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభల కారణంగా.. ట్రాఫిక్ జామ్, ధ్వనికాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వేర్వేరుగా ఎన్నికల నిర్వహణ కారణంగా ఖజానాపై ఆర్థికంగా భారం పడుతోందని చెప్పారు. పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడంతో జరుగుతున్న ఖర్చు రూ.4,500 కోట్ల పైమాటేనన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణపై కేంద్రమంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై.. దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. ప్రస్తుతం వ్యతిరేకిస్తున్న పార్టీలు త్వరలోనే దీనికి సహకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

**- వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలి**

**- అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)::** కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పరిపాలనా అనుమతుల కోసం ప్రతిపాదనలు సమర్పించేందుకు అనుసరించాల్సిన విధానాలు, ప్రతిపాదనల పక్రియకు నోడల్ విభాగం ఖరారుపై చర్చించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూములు కేటాయించడంపై సమావేశంలో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, బి వెంకటేశం, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588